# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 275, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -05 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్



- నాలుగోసారి దేశ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు
- వికసిత్ భారత్ సాధనే మా లక్ష్యం.
- రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది.
- 10ఏళ్లలో 25కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని జయించారు

## కేసీఆర్ కు ప్రధాని మోదీ లేఖ



### ఇటీవల కన్నుమూసిన కేసీఆర్ సోదరి సకలమ్మ

### కేసీఆర్ కు సంతాప సందేశాన్ని పంపిన మోదీ

### ఆమె మరణ వార్తతో దిగ్భ్రాంతి చెందానన్న ప్రధాని

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకలమ్మ ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆమె దశ దిశ కర్మ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కు ప్రధాని మోదీ సంతాప సందేశాన్ని పంపారు. కేసీఆర్ కు లేఖ రాశారు. అక్క మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్ కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. సకలమ్మ మరణవార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని చెప్పారు. మిగతా..2లో

# త్రిముఖ పోరులో గెలిచేదెవరు..? ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

- ఫిబ్రవరి 8వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి
- మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం చేశారు.
- త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది
- కోటి 50 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు




న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎల్లుండి 70 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. ఆప్, బీజేపీ , కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీలో ఎవరు గెలుస్తారన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మిగతా..2లో

## అక్రమ వలసదారుల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్



2

- అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం
- అక్రమ వలసదారులను ఎన్నాళ్లు పోషిస్తారని ప్రశ్న
- వారిని పంపేందుకు ముహూర్తం కోసం చూస్తున్నారా? అంటూ వ్యాఖ్యలు

## ట్రేడ్ వార్: ట్రంప్ కు అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన చైనా



2

- రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్
- వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణ
- చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం పెంపు
- అమెరికా ఉత్పత్తులపై 15 శాతం సుంకం పెంచిన చైనా

## ట్రంప్, మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం.. ప్రధాని అమెరికా టూర్ షెడ్యూల్ ఇదే?



2

న్యూఢిల్లీ : అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మిగతా..2లో

# బీసీలకు సీట్లు, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

### దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదు

- రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి
- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- ఎస్సీలను కమిషన్ మూడు వర్గాలుగా విభజించిందన్న ముఖ్యమంత్రి
- 15 శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేసిందని వెల్లడి



హైదరాబాద్ :తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశం కొనసాగుతోంది.

## వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్



2లో

- తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న భేటీ
- విజయసాయి అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం
- నిన్న సాయంత్రం బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన జగన్

## మీరు ఇంకెప్పుడు సిద్ధమవుతారు? : సభ వాయిదా వేయడంపై హరీశ్ రావు ఆగ్రహం



2

- రెండు నిమిషాలకే వాయిదా వేయడమేమిటని నిలదీత
- మొన్న ప్రతిపక్షంలో ఉన్నా.. ఈరోజు పాలక పక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదని విమర్శ
- సభను వాయిదా వేసి నిబంధనలు తుంగలో తొక్కారన్న తలసాని శ్రీనివాస్ యాదవ్

## టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధం : వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి



2

- పోలవరం విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందన్న మిథున్ రెడ్డి
- ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తూ బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టారని విమర్శ
- రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేస్తామని వ్యాఖ్య

# మరో జగన్ ఐడియాకు కూటమి చెక్? బీజేపీ అండతో అమల్లోకి..!

- కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి
- అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానులు తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు
- ప్రయత్నాలకు పూర్తిగా చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పక్కాగా పావులు కదుపుతోంది
- మరో వైసీపీ గుర్తు చెరిగిపోయినట్లే అని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు
- గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ తిరగతోడి వాటి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు



ఏపీలో కూటమి ప్రభుత్వం గత వైసీపీ తాలూకు గుర్తులన్నీ వరుసగా చెరిపేస్తోంది. అలాగే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ తిరగతోడి వాటి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వేగంగా పావులు కదుపుతోంది.

## సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం



2లో

- రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
- అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్న సభ
- కులగణన, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ నుంచి రోడ్ మ్యాప్ ఇస్తున్నామన్న రేవంత్ రెడ్డి

# ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంలో పసలేదంటేంటూ సోనియా, అందుకు వంత పాడిన రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ లోక్‌సభలో పరోక్షంగా స్పందించారు. లోక్‌సభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు మోదీ ప్రసంగిస్తూ.. కొంతమంది నేతలు పేదలతో ఫొటో సెషన్ చేస్తారు. సభలో అదే పేదల గురించి మాట్లాడితే ఆ నేతలే ఫేస్‌ని విసుగ్గా పెడతారంటూ..కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శలు గుప్పించారు. నాలుగోసారి దేశ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. నాలుగో సారి దేశ ప్రజలు నన్ను ఆశీర్వదించారు. వికసిత్ భారత్ మా లక్ష్యం. 10ఏళ్లలో 25కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని జయించారు. వికసిత్ భారత్ సాధనే మా లక్ష్యం. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది. ప్రజల సొమ్మును ప్రజలకే ఉపయోగిస్తాం. ప్రజల కష్టాలు తెలిసిన వారికే అభివృద్ధి సాధ్యమవుతుంది. నాలుగు కోట్ల మందికి పక్కా ఇళ్లు నిర్మించాం. 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. ఐదేళ్లలో 12 కోట్ల మందికి మంచినీటి సౌకర్యం కల్పించాం. మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో మేం ఏ ఒక్క తప్పుడు హామీ ఇవ్వలేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్ని నెరవేర్చలేదని మండిపడ్డారు. కొందరు శీష్‌మహల్ కోసం అవినీతి చేస్తారు.ఇప్పుడు నగదు బదిలీద్వారా ప్రజలకు నేరుగా నగదు అందుతుంది.మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యం. గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ స్లోగన్లు మాత్రమే ఇచ్చేవి. మేం 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేంశాం. రాష్ట్ర ప్రసంగం కొంతమందికి బోర్‌గా అనిపించింది. బీజేపీ పాలనలో ఎలాంటి స్కాం జరగలేదు. మా హయాంలో దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నాం. గతంలో స్కాంలు గురించి వినేవాళ్లం. కానీ ఇప్పుడు స్కాంలు లేవు. కేవలం అభివృద్ధి గురించి మాట్లాడుకుటుంటున్నాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ మారుతోంది. కొన్ని పార్టీలు ఎన్నికల వేళ హామీలు ఇస్తున్నాయి. తప్పుడు హామీలు ఇచ్చి యువతను మోసం చేస్తోంది. ప్రలోభాలకు గురిచేస్తోంది. అందుకే హర్యానాలో బీజేపీని మూడోసారి గెలిపించారు. ఎన్నికల్లో బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీల్ని తప్పకుండా నెరవేర్చుంతుంది. రాజ్యాంగం అంటే బీజేపీకి ప్రాణం. రాజ్యాంగం విలువలకు ప్రాధాన్యం ఇస్తుంది.కొందరు నేతలు లగ్జరీగా ఉండాలని అనుకుంటారు. ఖరీదైన షవర్లు, బాత్‌టబ్‌లు కొనుగోలు చేస్తారు. అలాంటి వారికి పేదల గరించి ఏం తెలుస్తోంది. కొంతమందికి బంగ్లాలు కొనుగోలు చేయడంపైనే ఫోకస్ చేస్తారు. మేం ఇంటింటికి నల్లాలు ఇచ్చే దానిపై ఫోకస్ పెట్టాం" అని వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ కు ప్రధాని మోదీ లేఖ

మొదటి పేజి తరువాయి

ఈ ఘటన తనను బాధకు గురి చేసిందని తెలిపారు. ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. సకలమ్మ అనురాగశీలి, మానవీయ దయా గుణాలు కలిగిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. ఆమె మానవతా విలువలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులకు ఆమె అందించిన విలువలు, మార్గదర్శనం ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఆమెతో గడిపిన మధుర జ్ఞాపకాలు ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ఇస్తాయని అన్నారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతున్నానని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఈ విషాద క్షణాలను అధిగమించే శక్తి, సహనాన్ని కుటుంబసభ్యులు పొందాలని లేఖలో పేర్కొన్నారు.

# అక్రమ వలసదారుల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్

న్యూఢిల్లీ :అక్రమ వలసదారుల అంశంలో అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 63 మంది విదేశీయులను నిరవధికంగా నిర్బంధ కేంద్రాల్లో ఉంచడం పట్ల అసంతృప్తి వెలిబుచ్చింది. అక్రమ వలసదారులను రెండు వారాల్లోగా వారి స్వదేశాలకు పంపాలని అసోం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలా రోజుల తరబడి అక్రమ వలసదారులను పోషించలేం కదా అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్రమ వలసదారులను ఎప్పుడు పంపిస్తారు? అందుకేమైనా మంచి ముహూర్తం కోసం చూస్తున్నారా? అని ప్రశ్నించింది. ఇప్పటివరకు ఎంతమందిని స్వదేశాలకు పంపించారో నివేదిక ఇవ్వాలని కోరింది. కాగా, అక్రమ వలసదారుల చిరునామాలు తెలియవని అసోం ప్రభుత్వం అఫిడవిట్ లో పేర్కొనడంపై సుప్రీంకోర్టు స్పందించింది. వారిని వారి సొంత దేశాల రాజధాని నగరాలకు పంపించేయాలని స్పష్టం చేసింది.

# ట్రేడ్ వార్: ట్రంప్ కు అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన చైనా

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చీ రావడంతోనే వివిధ దేశాలపై వాణిజ్య టారిఫ్ ల సవరణకు పూనుకున్నారు. పలు దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ ముఖ్యంగా చైనాపైనా ఫోకస్ చేశారు. చైనా నుంచి అమెరికాకు వచ్చే అన్ని రకాల ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధించారు. తద్వారా డ్రాగన్ కంట్రీతో వాణిజ్య యుద్ధానికి మరోసారి తెరలేపారు. దీనిపై చైనా కూడా దీటుగా స్పందించింది. అమెరికా నుంచి తమ దేశానికి వచ్చే బొగ్గు, ద్రవరూప సహజ వాయువులపై 15 శాతం సుంకం విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. అంతేకాకుండా, అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ పైనా చైనా విచారణకు ఆదేశించింది. దీనిపై చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది. టారిఫ్ లు పెంచుతూ అమెరికా తీసుకుంటున్న ఏక పక్ష నిర్ణయాలు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నియమావళిని ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఇలాంటి నిర్ణయాలు అమెరికా సమస్యలను పరిష్కరించలేవని... ఇటువంటి వైఖరి చైనా-అమెరికా మధ్య సాధారణ ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలహీనపరుస్తుందని వివరించింది.

# ట్రంప్, మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం.. ప్రధాని అమెరికా టూర్ షెడ్యూల్ ఇదే?

మొదటి పేజి తరువాయి

మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశం అవుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి- భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్-అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ. మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది. అయితే ఇప్పటికే అక్రమ వలసదారులపై అమెరికా కొరడా ఝుళిపించింది. అక్రమ వలసలపై మోదీ, సరైన నిర్ణయం తీసుకుంటారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో ట్రంప్- మోదీ బిగ్ మీటింగ్‌లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.

# వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్



అమరావతి : తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, కురసాల కన్నబాబు, కారుమూరి నాగేశ్వరరావు, తోట త్రిమూర్తులు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో... పలు చోట్ల డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరుగుతున్న తీరుపై వీరు చర్చిస్తున్నట్టు సమాచారం. కార్యకర్తలతో జగనన్న కార్యక్రమంపై కూడా చర్చించే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యే అంశంపై కూడా చర్చించనున్నట్టు తెలుస్తోంది. పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఇటీవలే జగన్ లండన్ పర్యటన ముగించుకుని బెంగళూరుకు చేరుకున్నారు. నిన్న సాయంత్రం బెంగళూరు నుంచి ఏపీకి వచ్చారు. గన్నవరం ఎయిర్ పోర్టులో ఆయనకు పార్టీ నేతలు స్వాగతం పలికారు.

# బీసీలకు సీట్లు, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి



కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. కుల-సర్వే 2024 నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదని, దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉందన్నారు. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని అన్నారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదని, అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టామని అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని, ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాలుగా ఉన్న బీసీల మొత్తం జనాభా రాష్ట్రంలో 56.33 శాతంగా ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఓసీలను 20 శాతానికి పైగా చూపించిందని, ప్రస్తుత కుల సర్వే ప్రకారం ఓసీల జనాభా 15 శాతంగానే ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీలు 51 శాతంగా ఉంటే, తమ కుల సర్వేలో అది 56 శాతానికి పెరిగిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం అటెండర్లతో కూడా సర్వే చేయించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు గోప్యంగా ఉంచిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆ సర్వేను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. గత ప్రభుత్వ సర్వేతో పోల్చితే తాము చేపట్టిన కుల సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి ప్రకటన

ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని ఆయన తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3లుగా వర్గీకరించాలని సిఫార్సు చేసిందని, మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను ఈ మూడు గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు.

గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 9 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు.

గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతం, గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా 62.748 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# మరో జగన్ ఐడియాకు కూటమి చెక్?బీజేపీ అండతో అమల్లోకి..!

మొదటి పేజి తరువాయి



ఇందులో భాగంగా తాజాగా ఓ కీలక అంశంలో వేగంగా నిర్ణయాలు జరిగిపోతున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది చివరి లోపే ఆ ఐడియా అమల్లోకి రానుంది. అదే జరిగితే మరో వైసీపీ గుర్తు చెరిగిపోయినట్లే అని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానులు తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా విశాఖలో కార్యనిర్వాహక రాజధాని, అమరావతిలో శాసన రాజధాని, కర్నూల్లో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించింది. వీటిలో ఏ ఒక్కటీ అమలు కాకుండానే ప్రభుత్వం మారిపోయింది. దీంతో ఇప్పుడు ఆ ప్రయత్నాలకు పూర్తిగా చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పక్కాగా పావులు కదుపుతోంది. మూడు రాజధానుల్లో న్యాయ రాజధానిగా వైసీపీ ప్రభుత్వం ఎంచుకున్న కర్నూల్లో హైకోర్టు బెంచ్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా భవనాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇప్పటికే అధికారులు ఆ పనిలో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 6న హైకోర్టు న్యాయమూర్తుల బృందం కర్నూలు వెళ్లి ఈ భవనాలు, సదుపాయాల పరిశీలన చేయబోతోంది. అనంతరం ఏపీ ప్రభుత్వం, హైకోర్టు కలిసి ఈ ప్రతిపాదన సుప్రీంకోర్టు ముందు పెట్టి ఆమోదం తీసుకుంటాయి. అనంతరం కేంద్రం దీనిపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవన్నీ అనుకొన్నవి అనుకున్నట్లు జరగడంలో ఎలాంటి ఇబ్బందులూ లేవు. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అలాగే కర్నూల్లో హైకోర్టు బెంచ్ కు బీజేపీ కూడా అంగీకరించింది. దీంతో హైకోర్టు, సుప్రీంకోర్టు సహకారంతో కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కావడం ఖాయం. అయితే కార్యనిర్వాహక పరంగా చేపట్టాల్సిన చర్యల వల్ల ఈ ఏడాది చివరి నాటికి ఈ ఐడియా కార్యరూపం దాల్చబోతోంది. అదే జరిగితే జగన్ న్యాయ రాజధానికి శాశ్వతంగా చెక్ పడినట్లే.

# టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధం: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి

అమరావతి : పోలవరం ప్రాజెక్ట్ విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. అవసరమైతే పార్టీలకు అతీతంగా ఎంపీలతో కలిసి లోక్ సభలో పోరాడేందుకు తాము సిద్ధమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ కెపాసిటీని తగ్గించవద్దని మిథున్ రెడ్డి కోరారు. ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీలని... ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేలా ప్రాజెక్ట్ ని డిజైన్ చేశారని తెలిపారు. ప్రాజెక్ట్ ఎత్తును తగ్గిస్తూ బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టారని.... దీనివల్ల ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీల నుంచి 115 టీఎంసీలకు పడిపోయిందని చెప్పారు. కేవలం 3.20 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ అన్యాయాన్ని ఎదిరించేందుకు టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధమేనని అన్నారు. కెపాసిటీ తగ్గిస్తే బనకచర్లకు నీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. మార్గదర్శి సంస్థ రూ. 2,600 కోట్ల కుంభకోణానికి పాల్పడిందని చెప్పారు. మార్గదర్శి కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో క్రమంగా ఇంగ్లీష్ మీడియంను రద్దు చేస్తున్నారని విమర్శించారు.

# మీరు ఇంకెప్పుడు సిద్ధమవుతారు? : సభ వాయిదా వేయడంపై హరీశ్ రావు ఆగ్రహం



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిద్ధంగా లేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చినా ఇంకా సిద్ధం కాలేక పోతోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈరోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడింది.మంత్రి మండలి సమావేశం కొనసాగుతుండటంతో సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్ బాబు సభాపతిని కోరారు. మినిట్స్ తయారీకి సమయం పడుతుందని ఆయన తెలిపారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. సభను వాయిదా వేయడంపై హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అసెంబ్లీ ప్రారంభమైన రెండు నిమిషాలకే వాయిదా వేయడమేమిటి? కేబినెట్ సమావేశం ఇంకా కొనసాగుతోందని, సబ్జెక్ట్ నోట్స్ సిద్ధం చేయలేదని సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్ బాబు కోరడం హాస్యాస్పదం" అని ఆయన పేర్కొన్నారు. "నాడు ప్రతిపక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు, నేడు పాలక పక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు, ఇంకెప్పుడు ప్రిపేర్ అవుతారు?" అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు.

**ఒక్క నిమిషంలోనే వాయిదా వేయడమేమిటి?: తలసాని**

సభను ఒకే నిమిషంలో వాయిదా వేయడం ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సభను వాయిదా వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సమావేశాన్ని వాయిదా వేసి శాసన సభ నిబంధనలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ యథాతథంగా అమలు చేయడం కోసం తెలంగాణ సమాజం ఎదురు చూస్తోందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అడిగిన వెంటనే స్పీకర్ సభను వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ప్రాధాన్యత గల అంశాలపై నాలుగు రోజుల పాటు చర్చ పెట్టకుండా ఒక్కరోజులోనే ముగించాలనుకోవడం సరికాదన్నారు. ఇలాంటి బాధ్యతారాహిత్య, కుట్రపూరిత ప్రభుత్వాన్ని తాను గతంలో చూడలేదన్నారు. కాంగ్రెస్ నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో తమకు అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. అనుమానాలను నివృత్తి చేసేందుకు నాలుగు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణన తప్పుగా ఉందని చెబుతున్నామని, సరిగ్గానే చేశామని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలకు అన్యాయం జరిగితే అతిపెద్ద ఉద్యమం వస్తుందని హెచ్చరించారు.

# సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

హైదరాబాద్ : సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాలులో సుమారు రెండు గంటల పాటు కేబినెట్ సమావేశం జరిగింది. మంత్రివర్గం ఆమోదం తెలిపిన నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే మొదటిసారిగా కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందని అన్నారు. పకడ్బందీగా సర్వే నిర్వహించి సమాచారం సేకరించామని తెలిపారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయాల్లో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గనిర్దేశనం చేస్తుందని ఆయన అన్నారు. దీనితో, కులగణనపై ప్రధానమంత్రిపై ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షానికి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు.

# త్రిముఖ పోరులో గెలిచేదెవరు..? ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

మొదటి పేజి తరువాయి




మూడు పార్టీల తరపున అగ్రనేతలు చివరి రోజు కూడా సుడిగాలి ప్రచారం చేశారు. ఆప్ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ , సీఎం ఆతిశీ రోడ్‌షో నిర్వహించారు. 2013 నుంచి ఢిల్లీలో ఆప్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈసారి కూడా ఢిల్లీలో తమదే విజయమన్నారు కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 55 సీట్లు రావడం ఖాయమన్నారు. అయితే మహిళలు భారీగా ఓటేస్తే ఆ సంఖ్య 60కి చేరుతుందన్నారు కేజ్రీవాల్. తాము మూడు సీట్లు మాత్రమే గెలుస్తామని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీ అభ్యర్థుల తరపున కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ ప్రచారం చేశారు. కేజ్రీవాల్‌పై ఆఖరి ప్రచారసభలో విరుచుకుపడ్డారు అమిత్‌షా. ఈసారి బీజేపీ గెలుపు ఖాయమని, బీజేపీ అధికారం లోకి రాగానే శీష్‌మహల్‌ను సామాన్యప్రజల కోసం తెరుస్తామన్నారు. ఆప్ అవినీతికి ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. బడ్జెట్‌లో 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ చేయడంతో మధ్యతరగతి ప్రజల ఓట్లు తమకే భారీగా పోలవుతాయన్న అంచనాలో బీజేపీ నేతలు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రియాంకాగాంధీ రోడ్‌షో నిర్వహించారు. ఆప్, బీజేపీ పార్టీల ప్రచారంతో పోలిస్తే కాంగ్రెస్ కాస్త వెనుకబడింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ చాలా ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. ప్రధాని మోదీ కూడా బీజేపీ అభ్యర్థుల తరపున సుడిగాలి ప్రచారం చేశారు. ఎన్డీఏ పార్టీల నేతలు కూడా బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. యమునా కాలుష్యం పైనే మూడు పార్టీలు ప్రచారం చేశాయి. బీజేపీ 68 స్థానాల్లో పోటీ చేస్తోంది. మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీకి ఒక్కొక్క సీటు కేటాయించింది. మూడు పార్టీలు కూడా ఓటర్లపై ఉచితాల మంత్రాన్ని ప్రయోగించాయి. ఉచితాలతో ఏ పార్టీ ఓటర్లను ఆకట్టుకుందన్న విషయం ఫిబ్రవరి 8వ తేదీన తేలబోతోంది. కోటి 50 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి.

# పింఛన్ల వెరిఫికేషన్ ప్రారంభం.



నార్పల(జనం రిపోర్టర్ ):సింగనమల మండలంమండల పరిధిలో ఎన్టీఆర్ భరోసా15000 రూపాయల పింఛన్ల వెరిఫికేషన్ 04-2-2025 మంగళవారం టీమ్ (2) ఏకుల నాగేపల్లి. టీమ్ (1)లోలూరు. వెస్ట్ నర్సాపురం పంచాయతీ చిన్న జలాలపురం గ్రామంలో టీమ్ (3)ప్రారంభం. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పరిశీలన చేస్తున్న కర్నూలు వైద్య బృందం . ఈ కార్యక్రమంలో తరిమెల పి.హెచ్.సి డాక్టర్ శంకర్ నాయక్. ఏఎన్ఎంలు. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి పరీక్షా శిబిరం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కంటి పరీక్షా శిబిరం విజయవంతమైన ట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ కలాం భాషా తెలిపారు. మండల పరిసర గ్రామాల నుంచి వచ్చిన కంటి చూపు బాధితులు బాధితులకు కంటి పరీక్షలో నిర్వహించి కంటి సుకులాలు పొరలు గుర్తించి వారికి ఆపరేషన్ కొరకు మహబూబ్ నగర్ కందూరు రామిరెడ్డి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ అందత్వ నివారణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి అమరచింత పట్టణంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించినందుకు అలాగే కంటి చూపు బాధితులకు ఆపరేషన్లకు నిమిత్తం ఆసుపత్రి సొంత వాహనంలో తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించి తిరిగి గమ్య స్థలానికి తీసుకురావడం పట్ల కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి వైద్య బృందానికి అభినందనలు తెలియజేస్తూ మీ ఆధ్వర్యంలో మా ప్రాంతంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాల నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు రూప శ్రీ నికిత కంటి వైద్యనిపురాలు జ్యోతి, హెల్త్ సూపర్వైజర్, సురేందర్ గౌడ్, ఆదిలక్ష్మి , నాగేశ్వర్ రెడ్డి, షేక్ అహ్మద్ ఏఎన్ఎం శారద, ఉమామహేశ్వరి, ఆశ కార్యకర్తలు , పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మినిస్టర్ రంపచోడవరం పర్యటన



రాజవొమ్మంగి,రంపచోడవరం (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి పర్యటన గలదని రంపచోడవరం ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది తెలిపారు మంగళవారం జరగాల్సిన సమావేశం అనివార్య కారణాల వలన బుధవారంకి మార్పు చేయడం జరిగిందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి వేరే కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియజేశారు బుధవారం 5వ తేదీన ఉదయం 10:00 గంటలకు అల్లూరి జిల్లా ఇన్చార్జి, స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యా రాణి, జిల్లా అధ్యక్షులు జిసిసి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్,రంపచోడవరం నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్,ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రంపచోడవరం రానున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పదకొండు మండలాల ఎన్డీయే కూటమి పార్టీల మండల అధ్యక్షులు,కార్యదర్శులు,కూటమి పార్టీల సీనియర్ నాయకులు,క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇంచార్జీలు హాజరుకావాలని కోరారు వేదిక రంపచోడవరంలో ఆర్ పి ఫంక్షన్ హాల్,ఐటీడీఏ పీవో బంగ్లా ఎదురుగా అని తెలిపారు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కూటమి పార్టీల శ్రేణులు పార్టీల కండువాలు గాని జెండాలు తీసుకురాదదని విజ్ఞప్తి చేశారు

# ప్రధాని మోడీ ఆర్థిక మంత్రి చిత్రపటాలకు బిజెపి నాయకుల పాలాభిషేకం



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):కేంద్ర ప్రవే పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించడం అర్ధరహితమని బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ అన్నారు. ప్రధాని మోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పేదల బడ్జెట్ ను ప్రవేశపెట్టి ఈ దేశానికి ఎంతో మేలు చేశారని అన్నారు. మంగళవారంఆత్మకూరు మునిసిపాలిటీ కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర మండల బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో తెలంగాణకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ ఈ శ్రమ,వార్షిక ఆదాయం 7 ఏడు నుంచి 12 లక్షల ఆదాయం ఉన్నవారికి జీరో టాక్స్, పీఎం కిసాన్ 6 వేల నుంచి 10 వేలకు పెంచుట, డీఏపీపై 300రూ తగ్గింపు,మొదలైన ప్రజా రైతు సంక్షేమ బడ్జెట్ పై హర్షం ప్రకటిస్తూ పాలాభిషేకం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులకు మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నందుకు వర్షం వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాటానికి మండలంలో ఒక టీమును ఏర్పాటు చేస్తాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ సాధారణ ప్రజలకు అనుకూలంగా ఉంది రాష్ట్రం ప్రకటించిన ఆరు గ్యారంటీలో అమలులో విఫలం అయ్యిందని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కోల్పోయిందని ఆరోపించారు. ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,వల్లప్ దస్ అనిల్ గౌడ్,ఎల్లన్న ,మేడపల్లి మాసన్న ,వడ్డే నరసింహ ,నీలా రెడ్డి , దండు రవి నవిన్ ,రామకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి ,ఆగిరి అశోక్ కుమార్ ,మేడపల్లి శంకర్, సాయి, లక్ష్మీనారాయణ, నాగేష్ గౌడ్, ములమల్ల అశోక్, గోపనుపేట్ బాలరాజ్, కత్తెపల్లి రాఘవేందర్, గోపాల్ రెడ్డి, నరసింహ. ఆరేపల్లి వేణు గారు,అశోక్ కుమార్, సమరసింహం, జి శ్రీనివాసులు, గుంటిపల్లి నడిమిటి రవి రాము, బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జములమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత పట్టణ శివారులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ జములమ్మ దేవి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మ వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమరచింత మునిసిపాలిటీ నుండే కాక వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు అమ్మవారి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారు. దేవాలయం వద్ద భక్తులు అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద నీడ లేక భక్తులు ఎండలోనే అమ్మవారిని దర్శించుకున్నారు. కనీస వసతులు లేక భక్తులు ఇబ్బంది పడ్డారు. ఆలయ వద్ద గదుల కొరత ఉంది. నీడ కోసం చెట్లను పెంచాలని భక్తులు కోరారు. నీటి వసతి లేకపోవడంతో భక్తులే ట్యాంకర్లతో నీటిని తెచ్చుకున్నారు.

# చేవెళ్ల నియోజక వర్గం:



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మూడవ వార్షికోత్సవ మహోత్సవం లో పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ గారు ... మరియు వీరితోపాటు పాల్గొన్న శంకర్పల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు జన్వాడ గ్రామ మాజీ ఎంపీటీసీ మైసయ్య గారు , ముదిరాజ్ సంఘ వైస్ ప్రెసిడెంట్ మన్నెం వెంకటేష్ బైగల రాములు శ్రీశైలం, ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ బైగల రాజు, వైస్ చైర్మన్ కొండకల్ మహేందర్ మరియు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.......

# దేవ స్వామి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు: రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):సిపిఎం సీనియర్ నాయకులు విశ్రాంత హెచ్ఎం యుటిఎఫ్ నర్వ మండల మాజీ అధ్యక్షులు దేవ స్వామి ఆకస్మిక మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. గత కొన్ని రోజుల క్రితం దేవస్వామి తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా అగ్ని ప్రమాదానికి గురయ్యారు. కొన్ని రోజులపాటు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం అమరచింతకు చేరుకొని దేవస్థానం మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ



మాట్లాడుతూ దేవ స్వామి సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. పేదల కోసం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎనలేని పోరాటం నిర్వహించారని అన్నారు. ఆయన మృతి పట్ల విచారణ వ్యక్తం చేశారు. అనంతరం దేవస్వామి పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జబ్బర్, మహమూద్, జి ఎస్ గోపి, అజయ్, రమేష్ ,వెంకటేష్, రాజు తో పాటు పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని కిమ్మలగెడ్డ,అమ్మిరేకులు,కొత్త వీధి గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 71మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సిబ్బంది మాట్లాడుతూ వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడాలని తెలిపారు ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంపత్,రమాబాయి,బాలమ్మ,మల్లేశ్వరీ,శ్రీనివాస్,శివ కనకరాజు,ఎఎన్ఎంలు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించాలి: శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):శంకర్పల్లి శంకర్‌పల్లి: ఫిబ్రవరి 04: (మన సాక్షి):ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభను ప్రతి ఒక్కరూ గుర్తించాలని శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధి 15వ వార్డు అయ్యప్ప రెడ్డిగూడ, ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా వస్తు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సాత అరుణాదేవి ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు మరెన్నో సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుంటూరు రేంజ్ ఐ జి ఆదేశాలు బేఖాతార్

## పలుమార్లు దివ్యాంగులు వీల్చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలి అన్ని అధికారులకు వినతి. స్పందించని అధికారులు






వేటపాలెం ఫిబ్రవరి 4 (జనం రిపోటర్ ) : అయ్యా మా మొర ఆలకించండి అన్ని అధికారులకు వినతి పత్రం ఇచ్చినస్పందించ లేదు అన్ని దివ్యాంగ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా మాట్లాడుతూ పలు ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగులకు వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేసి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని గతంలో పలువురు అధికారులను కోరారు. గత కొన్నేళ్లుగా పలు పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు వీల్ చైర్లు, ర్యాంపులు లేకపోవ డంతో శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తాము సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నట్లు తెలిపారు. స్పందించిన సౌత్ కోస్టల్ గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి అన్ని పోలీస్ స్టేషన్లలో దివ్యాంగులకు అనుకూ లమైన వాతావరణాన్ని కల్పించి వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయమని ఆదేశించారు. నెలలు గడుస్తున పల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో దివ్యాంగులకు ఎటువంటి వసతులు కల్పించలేదని పేర్కొన్నారు. గుంటూరు రేంజ్ ఐ.జి ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతార్ చేసారు అన్ని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగులకు ర్యాంపులు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచటంలో అధికారుల అలసత్వం వహిస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని చట్టం చెబుతున్న ప్రభుత్వ అధికారులు అమలు పరచడం లేదు అన్ని తెలిపారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలలో దివ్యాంగుల హక్కుల చట్టం రక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి శాఖలో ఒక అధికారిని దీనిలో సభ్యులుగా చేర్చి కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్ కన్వీనర్ గా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నియమించటం జరిగింది. ఇప్పటికైనా ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచకపోతే రాబోయే రోజులలో పెద్ద ఉద్యమం చేపట్టిన దీని సాధిస్తామని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా తెలిపారు.

# రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి. ఏవో






పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని ములుకుదురు, మాచవరం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య పాల్గొని రైతులకు,కౌలు దారులు గ్రూప్ మోడ్ లో లోన్ తీసుకునే అవకాశం ఉందని తెలియజేయడం జరిగింది. భూమి లేని రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందనిప్రభుత్వం ఇచ్చిన కౌలుదారు పత్రాలు తో ఒక గ్రూపుగా ఏర్పడితే వారికి పంట రుణసౌకర్యం కల్పిస్తామన్నారు. రుణం కోరు రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసినదిగా తెలియజేస్తున్నాను. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మొక్కజొన్న, మినుము, పెసర పంటలను క్షేత్ర సందర్శన చేశారు. రైతులు మినుము, పెసరకు నీరు పెట్టవలసి వచ్చిన తేలిక తడి ఇవ్వాలని తెలియజేయడమైనది. పూత పిందె పెరగడానికి అవసరమైన ఫార్మేషన్ నెంబర్ 4 ను 400 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. నీటి ఎద్దడి తట్టుకోవడానికి అవసరమైన పొటాషియం నైట్రేట్ ఒక కిలో ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పంట కూడా జుట్టు బయటకు వచ్చే సమయం (కీలక దశ) పీసు ఏర్పడే సమయం (కీలక దశ)కనుక నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని తెలియజేయడమైనది.

# బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్ డా. జె. ప్రమీలా సెల్వరాజ్ కు ఘన నివాళులు

పెదకాకాని (జనం రిపోర్టర్ ):కాకాని స్వస్థిశాలలో ప్రత్యేక ప్రార్థనలుపెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు, అభిమానులు. ఈనెల 7వ తేదీన జ్ఞాపకార్థ కూటము. బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్, రెండో శనివారం ఉపవాస ప్రార్థన నిర్వాహకులు ఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ గారి భూస్థాపన కార్యక్రమము దేవునికి మహిమార్థముగా జరిగింది. సోమవారం ఆమె మృతి చెందారు. దైవ యాజకులు, భక్తులు, అభిమానులు, కుటుంబ సభ్యులు సమక్షంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కాకాని స్వస్థిశాల లో డా. జె. ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన కార్యక్రమం జరిగింది. సోమవారం రాత్రి సమయంలో డా. జె. ప్రమీలా సెల్వరాజ్ పార్థివ దేహాన్ని కాకాని స్వస్థిశాలకు తీసుకువచ్చారు.



విరామం లేకుండా మంగళవారం ఉదయం 10 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పెద్ద సంఖ్యలో యాజకులు, సేవకులు, భక్తులు, ప్రమీలమ్మ తో ప్రత్యక్షంగా, పరోక్షంగా సత్సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ హాజరై ఆమె పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించారు. నిజమైన నిరీక్షణ కలిగి ఉండాలిఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన ప్రార్థన కార్యక్రమానికి హాజరైన భక్తులను ఉద్దేశించి బైబిల్ మిషన్ అధ్యక్షులు, పెదకాకాని స్వస్తిశాల నిర్వాహకులు రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రభువు నందు నిజమైన నిరీక్షణ కలిగి ఉండాలని సూచించారు. చనిపోయినవారు మళ్లీ బ్రతుకుతారని యెహోవా వాగ్దానం చేశారని వివరించారు. వారు తిరిగి జీవానికి వస్తారు. అదే పునరుత్థాన నిరీక్షణ అన్నారు. ఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: పాస్టర్ అబ్రహం, హోసన్నా మినిస్ట్రీస్. మోకాళ్ళ ప్రార్థనలో, శ్రేష్టమైన సందేశాలు అందిస్తూ లక్షల మంది ప్రజలను దేవుడిలో స్థిరపడే విధంగా డా. జె. ప్రమీలా సెల్వరాజ్ విలువైన సేవలు అందించారు. జయ జీవితం పొందారు. తల్లి ఆశయ సాధనకు, బైబిల్ మిషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. లక్షల మందికి తల్లి: పాస్టర్



మ్యాథ్యూస్, కృపా మినిస్ట్రీస్‌లక్షల మంది ప్రజలకు దీవెనకరంగా జీవించి, ఒక తల్లిగా ప్రేమను సంపాదించుకుంది. ఆశీర్వాదకరమైన తల్లిగా ఉన్నారు. క్రైస్తవ నిరీక్షణ అద్భుతమైనదని, తల్లి చెప్పిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని సూచించారు. 7వ తేదీన జ్ఞాపకార్థ కూటము. ఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ జ్ఞాపకార్థ కూటముఈనెల 7వ తేదీన శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని బైబిల్ మిషన్ అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొని దైవ ఆశీర్వాదాలు పొందాలని వారు సూచించారు. దైవభక్తి, క్రమశిక్షణ, ఆశీర్వాదాలకు మారుపేరు డా. జె. ప్రమీలా సెల్వరాజ్. పట్టుదల, క్రమశిక్షణ, దైవభక్తి, ఆశీర్వాదాలకు మారుపేరు గా డా. జె. ప్రమీలా సెల్వరాజ్ నిలిచారు. దైవజనులు ఫాదర్ ఎం దేవదాస్ స్థాపించిన బైబిల్ మిషన్ ముద్దుబిడ్డగా ఆమె నిలిచారు. బైబిల్ మిషన్ కు ఒక రాణి వలే ఉంటావని ఆశీర్వదించిన ఫాదర్ దేవదాస్ మాటలకు వాస్తవరూపం తీసుకువచ్చారు. దైవజనుని ప్రభావంతో... ఆత్మీయ పలకరింపులు, పద్ధతులు, దైవాజ్ఞ అనుభవాలు అవలంబిస్తూనే ఉండేవారు. విరామం లేని సేవలు అందించారు. ఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ పూర్వపరాలను పరిశీలిస్తే....గుంటూరు రైల్ పేట లోని రాజారావు గారి వీధి లో రామిశెట్టి పానకాలరావు, వీరమ్మ ల కు నలుగురు పురుషులు, నలుగురు స్త్రీలు జన్మించారు. వారిలో ఆత్మీయ తల్లి రెండో సంతానంగా 1947 సంవత్సరం ఆగస్టు 15వ తేదీన జన్మించారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో బిఎస్సి డిగ్రీ పూర్తి చేశారు. బైబిల్ మిషన్ పూర్వ అధ్యక్షులు రెవరెండ్ జె జాన్ సెలవరాజ్ తో వివాహం జరిగింది. వారికి ప్రస్తుత బైబిల్ మిషన్ అధ్యక్షులు,పెదకాకాని స్వస్తిశాల నిర్వాహకులు,రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్, అమెరికాలో నివాసముంటున్న జె. మేరీ అనిలా జబ కాంతి ఇరువురు సంతానం. రెండో శనివారం ఉపవాస ప్రార్థన ప్రారంభకులు గా కీర్తిఆశీర్వాదాలకు వేదికగా ఉన్న పెదకాకాని తోటలో ప్రతి సోమవారం స్వస్థత ప్రార్థనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఉపవాస ప్రార్థనలు నిర్వహణ కోసం 1987 సంవత్సరంలో తొలిగా రెండో శనివారం ప్రార్థన తల్లి ప్రారంభించారు. అప్పటినుండి నిరంతరాయంగా రెండో శనివారం ప్రార్థనలు ప్రజలందరికీ ఆశీర్వాదకరంగా జరుగుతున్నాయి. అంతేకాకుండా బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. దేశ విదేశాల్లో సేవతన చిన్నతనంలో, ఫాదర్ ఎం దేవదాసు వద్ద క్రైస్తవ భక్తి గీతాలు నేర్చుకోవడం, దేవుని సువార్త పనిలో పనిచేయడం, వంటి ఉన్నత లక్ష్యాలను అలవర్చుకొని దేశ విదేశాల్లో దైవ సేవ అందించారు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు, తెలుగు క్రైస్తవ కీర్తనలు ఆలపించడంతోపాటు, సంగీత సహకారంతో తొలిగా క్యాసెట్లు కూడా రికార్డ్ చేశారు. బైబిల్ మిషన్ అంతటికీ తన తల్లి ప్రేమను కనపరిచారు. ఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ భూస్థాపన ప్రార్థన కార్యక్రమంలో.. బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసుసెక్రటరీ రేవరెండ్ కె. ప్రశాంత్ కుమార్ , జాయింట్ సెక్రటరీలు రేవరెండ్ డి. సుధాకర్ ,రేవరెండ్ జె. ఆగమన రావు , రేవరెండ్ ఎం. రవి మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు. ప్రముఖుల నివాళులుమాజీ మంత్రివర్యులు, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు,రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేలు తదితరులు ఆత్మీయ తల్లి డా. జె. ప్రమీలా సెల్వరాజ్ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఖరీఫ్ సీజన్ లో 2,21,84 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం

## రూ.516 కోట్లు ఎంఎస్పి ప్రకారం రైతుల ఖాతాలో జమ చేశాం

### వారంలోగా 20 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తాం

### వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



అమరచింత (వనపర్తి జిల్లా ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):ఈ ఖరీఫ్ సీజన్ లో రైతుల నుండి 2,21,184 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామసభలో జిల్లా వ్యాప్తంగా 17వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూభారత్ పై సమీక్ష నిర్వహించామన్నారు. ధరణిలోని లోటుపాట్లను సవరించి రైతులకు ఇబ్బంది కాకుండా భూభారతి తీసుకొస్తామన్నారు. సమీక్షలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హులైన వారిని వెంటనే విచారణ జరిపి జాబితా తయారు చేసి సిద్ధం చేసుకోవాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో సేకరించిన ధాన్యానికి 516 కోట్లు ఎంఎస్పి ద్వారా రైతులకు చెల్లించామని అదనపు కలెక్టర్ తెలిపారు. బోనస్ 20 కోట్ల దాకా ఉంటుందని వారంలోగా రైతుల అకౌంట్లో బోనస్ 20 కోట్లు జమ చేస్తామని అన్నారు. రబి సీజన్ కోసం అగ్రికల్చర్ అధికారుల యాక్షన్ ప్లాన్ ప్రకారం నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ రెడ్యానాయక్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పై కళాజాత కార్యక్రమం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దోప్పలపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం చైల్డ్ రైట్స్ అడ్వాలేసి ఫౌండేషన్ ( సి ఆర్ ఏ ఎఫ్) ఆధ్వర్యంలో బాల్యవివాహాల వ్యతిరేక ప్రచార కళాజాత కార్యక్రమ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల 2006 చట్టం ప్రకారం బాల్య



వివాహాల గురించి అవగాహన కల్పించారు. చిన్న వయసులో వివాహాలు చేయటం వలన కలిగే అనర్ధాలు గురించి వివరించారు. 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు,21 సంవత్సరాల నిండిన మగ పిల్లవాడికి వివాహం జరిపించాలని తెలియపరిచారు. బాల్యవివాహాలపై వివిధ లఘు నాటికలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ ఏ ఎఫ్ సంస్థ ప్రతినిధి డి. అక్కయ్య, కళాజాత బృందం, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ విద్యార్థినికి తైక్వాండోలో జాతీయస్థాయి బంగారు పతకం



పొన్నూరు(జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థినికి తైక్వాండోలో జాతీయస్థాయి బంగారు పతకం సాధించిందని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో రెండో సంవత్సరం సీఎస్ఈ చదువుతున్న ఆర్.కళా జ్యోత్స్న అనే విద్యార్థిని ఇటీవల తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన 40వ జాతీయ సీనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ 2024%-%25లో బంగారు పతకం సాధించిందని వెల్లడించారు. తమ విద్యార్థిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున అండర్ 67 కేజీల సీనియర్ ఉమెన్ కేటగిరీలో పాల్గొని బంగారు పతకం కైవసం చేసుకుందని తెలియజేసారు. ఫైనల్లో కర్ణాటక రాష్ట్రం తరుపున పాల్గొన్న విద్యార్థిని మీద మొదటి రౌండ్‌లో 5%-%0, రెండో రౌండ్‌లో 8%-%3 తేడాతో ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. బంగారు పతకం సాధించిన ఆర్.కళా జోత్స్నను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి (ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓ.ఎస్), వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరక్టర్లు, కోచ్‌లు, విద్యార్థులు అభినందించారు.

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ కార్యక్రమం.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రత్యేక ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. ఈ క్యాంపులో డాక్టర్ జి. ప్రియదర్శిని పాల్గొని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాలను భవిత కేంద్రం ద్వారా పొందాలని సూచించారు. భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు బి. విజయ కుమారి ,సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### కొత్త సత్తయ్య గౌడ్ గారి జ్ఞాపకార్దం నిరుపేదలకు భోజనం పంపిణీ




పొదిలి (జనం రిపోర్టర్ ):హైదరాబాద్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ కొత్త సత్తయ్య గౌడ్ గారి జ్ఞాపకార్దం వారి కుమారుడు జైహింద్ కుమార్ గారు మరియు శైలజ గారు మరియు వారి కుటుంబ సభ్యులు నలుగురు నిరుపేదలకు కడుపునిండా భోజనం అందాలన్న మంచి సంకల్పంతో ఈరోజు హోప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం పంపిణీ ఇవ్వడం జరిగింది ఈ భోజనాన్ని హోప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ మై భారత్" శిబిరంలో పాల్గొన్న వివిఐటి విద్యార్థులు



పెదకాకాని (జనం రిపోర్టర్ ):నేషనల్ స్వయం సేవక్ (ఎన్.ఎస్.ఎస్ ) ఆధ్వర్యంలో అస్సాంలోని అస్సాం అగ్రికల్చరలయూనివర్శిటీ నందు జనవరి 21 నుండి 27 వరకూ నిర్వహించిన జాతి సమగ్రతా శిబిరం " యూత్ ఫర్ మై భారత్ " నకు వివిఐటి కళాశాలకు చెందిన బి.వి. అజయ్ కుమార్, సీహెచ్ జీవన ఇద్దరు విద్యార్థులు హజరయ్యారని వివిఐటి కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు.యువతను శక్తివంతం చేయడానికి మరియు దేశ నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారభించిన మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలనుండి 200 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను ఎంపిక కాగా, కేవలం వివిఐటి కళాశాల నుండి ఈసి ఈ విభాగానికి చెందిన బి.వి. అజయ్ కుమార్. సి. ఎస్. ఈ విభాగానికి చెందిన సిహెచ్, జీవన ఎంపిక కావడం విశేషం అని వివరించారు. కళాశాల ఎన్.ఎస్. ఎస్ బృందం ద్వారా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఓటరు అవగాహనా సదస్సులు. పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్న తీరును పరిగణలోనికి తీసుకుని ఈ విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. శిబిరంలో విద్యార్థులు సమైక్యతా , నాయకత్వ లక్షణాలు, దేశభక్తి అంశాలపై చర్చలు, సామూహిక కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలనుండి పాల్గొన్న 10 మంది విద్యార్థులతో కలిసి తెలుగు సంస్కృతిని ప్రతిభింబించేలా కొలాటం, కూచిపూడి నృత్యం, రంగవల్లులను ఈ శిబిరంలో ప్రదర్శించారని తెలిపారు. అనంతరం అజయ్ కుమార్. జీవనలను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డా? వై. మల్లికార్జున రెడ్డి అకడమిక్ డీన్ డా౹ఎ కె.గిరిబాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా? ఐ.ఎల్.కె భక్తసింగ్ అభినందించారు.

## సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడిగా లోతా రామారావు ఎంపిక పట్ల హర్షం.



రాజవొమ్మంగి ,(జనం రిపోర్టర్ ): లోదొడ్డి సర్పంచ్,గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావును సీపీఎం రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడిగా ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఆయన సర్పంచ్ గా, అలాగే పార్టీకి చేసిన సేవలను గుర్తించి పార్టీ ఆయనకి సముచిత స్థానం కల్పించిందని సీపీఎం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు,మండల నాయకులు పి రామరాజు,టి శ్రీను,కె జగన్నాధం,పి సత్యనారాయణ,ఎం రమేష్,పి పాపారావు,బి బాబురావు,ఎస్ అచ్చా రావు తదితరులు అన్నారు.నెల్లూరు పట్టణకేంద్రంలో ఎంతో హట్టహాసంగా 3రోజులు బాటు జరిగాయి. ఈమహాసభలకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నలుమూలల నుండి సుమారు 550మంది ప్రతినిధులు హారుకాగా అందులో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ 5 సభ్యులు ఎన్నికగా అందులో రంపచోడవరం నియోజకవర్గం నుండి రామారావు ఒకరు.రామారావు ఆటుపోట్లు తట్టుకొని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న రామారావు సేవలను పార్టీ రాష్ట్ర కమిటీ గుర్తించి ఎన్నుకోవడం విశేషం.ఈసందర్భంగా గిరిజన సంఘం, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు,పలు పార్టీల నేతలు పార్టీలకు మంగళవారం అతీతంగా కామ్రేడ్ లోతా రామారావు విప్లవ అభినందనలు తెలిపారు.

## భూ సమస్యలతో పాటు ఇతర సమస్యల పై అవగాహనా కలిపించుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ బాద్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!"






వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):మంగళవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా లో నూతనంగా విదుల లో చేరిన 34 మంది జూనియర్ అసిస్టెంట్ లకు అవగాహనా కార్యక్రమము ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా స్వామ్యం లో రెవెన్యూ లో పని చేయటమంటే చాల బాధ్యతతో పని చేయాల్సిన అవసరముందని, రెవెన్యూ ఒక్కటే కాదు, ఇతర శాఖ లపై అవగాహనా కలిగి ఉండాలని, తెలంగాణా చట్టాలపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. భూ సమస్యలు ఉంటేనే ప్రజలు వస్తారని, వారు ఎందుకు వచ్చారు, ఏమి సమస్య ఉంది, అన్ని వివరాలు పూర్తి స్తా యి లో తెలుసుకొని ముందుకు వెళ్ళాల్సి ఉంటుందని అన్నారు. సి సి ఎల్ ఎ రూల్స్ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలలో అవగాహనా కలిగి ఉండాలని, ప్రజల సమస్యలను సానుకులతతో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ (రిటైరేడ్ ) సురేష్ పొద్దార్ రెవెన్యూ రికార్డ్స్, ఫైల్ సిస్టం, ఇనాం, ప్రభుత్వ భూమి, క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు ,భూ రికార్డులు , తెలంగాణా వివిధ చట్టాల అమలు తీరుపై అవగాహనా కలిపించారు.ఈ కార్యక్రమమలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఎ ఓ ఫర్హీన , జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం




రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని శరభవరం, శరభవరం కోలనీ,వనకరాయి గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సిబ్బంది మాట్లాడుతూ వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడాలని తెలిపారు ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమణ,సూర్య,సరస్వతి,శ్రీనివాస్,శివ కనకరాజు,అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు బుధవారం యర్రంపాడులో ఫ్యామిలీ డాక్టర్ మెడికల్ ప్రోగ్రాం ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు

## లక్ష డప్పులు

## వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ): 7 తారీఖు న జరగబోయే లక్ష డబ్బులు వేయి గొంతులు కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎస్ అరుణ్ కుమార్ కోరారు. మంగళవారం అమరచింత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లక్ష డప్పులు కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ డప్పు తీసుకొని 7 తారీఖు న హైదరాబాద్ కి రావాల్సిందిగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ, ప్రకాష్ మాదిగ, రవి మాదిగ, ఇమ్మానుయేల్ మాదిగ, హరీష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, కిషోర్ మాదిగ, అయ్యన్న మాదిగ, ప్రసాద్ అన్న మాదిగ, శేఖర్ మాదిగ ,రాజశేఖర్ మాదిగ, కార్తీక్ మాదిగ, పెంటన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన సదస్సు



రేపల్లె (జనం రిపోర్టర్ ): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం వైద్య విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన సదస్సులో ప్రసంగిస్తు రేపల్లె నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ దూ ఈ విధంగా చెప్పారు కేన్సర్ ను సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ఎందుకంటే లక్షణాలు కొన్ని నెలలు లేదా సంవత్సరాలు దాకా గుర్తించడం కష్టం. మరో విధంగా చెప్పాలంటే.. దాదాపునాలుగో స్టేజ్లో బయటపడతాయి. ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్ , అండాశయ కేన్సర్ లాంటివి నిశ్శబ్దంగా చుట్టుముడతాయి. ఈ మహమ్మారికి చిన్నా పెద్దా, ముసలీముతకా, స్త్రీ , పురుష అనే దయాదాక్షిణ్యా లేవీ ఉండవు. అందుకే అవగాహన,అప్రమత్తత అవసరం. ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్నీ ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4న జరుపుకుంటారు.ఈ ఏడాది థీమ్ "యునైటెడ్ బై యునిక్".

కేన్సర్ కారకాలు, సంరక్షణపై దృష్టిసారించి, సంరక్షణలో మార్పు తీసుకురావడానికి కొత్త మార్గాలనుఅన్వేషించాలనేది దీని లక్ష్యం. దేశం లో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో మొదటి స్థానం గుండెజబ్బులది కాగా, తరువాతి కేన్సర్ దే. నోటి కేన్స ర్, రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్, ఊపిరితిత్తుల కేన్సర్,కడుపు కేన్సర్, లివర్ కేన్సర్ ప్రధానంగా ఉన్నాయి. సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు నియంత్రణ కోల్పోయి, చాలా వేగంగా, అస్తవ్యస్తంగా విభజన చెంది, ట్యూమర్ , కణితి, గడ్డలుగా మారే స్థితినే కేన్సర్ అనిపిలుస్తారు. అయితే ఈ వ్యాధి ముందస్తుగా గుర్తించడం వల్ల చాలా వరకు ప్రాణహానినుంచి బయటపడవచ్చు. ఇది శరీరానికి సంబంధించిన వ్యాధి మాత్రమే కాదు, బాధిత వ్యక్తి, ఆ కుటుంబానికి చెందిన మానసిక, భావోద్వేగాలకు సంబంధించినది కూడా. అయితే వివిధ రకాల అపోహలతోపాటు అవగాహన లేకపోవడం , భయం వల్ల ఈ వ్యాధినిర్ధారణ ఆలస్యం అవుతోంది. చాలా కేసుల్లో వ్యాధి ముదిరిన తరువాతే గుర్తిస్తుండటంతో మరణాల సంఖ్య పెరుగుతోంది. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్అనట్టు ఏ వ్యాధికైనా చికిత్స కంటే ముందస్తుగా గుర్తించడం కీలకం . ఈ సూత్రం కేన్సర్‌విషయంలో ఇంకా కీలకం అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## నేడు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మినిస్టర్ రంపచోడవరం పర్యటన



రాజవొమ్మంగి,రంపచోడవరం(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి పర్యటన గలదని రంపచోడవరం ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది తెలిపారు మంగళవారం జరగాల్సిన సమావేశం అనివార్య కారణాల వలన బుధవారంకి మార్పు చేయడం జరిగిందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి వేరే కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియజేశారు బుధవారం 5వ తేదీన ఉదయం 10:00 గంటలకు అల్లూరి జిల్లా ఇన్చార్జి, స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యా రాణి,రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,జిల్లా అధ్యక్షులు జిసిసి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్,రంపచోడవరం నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్,ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రంపచోడవరం రానున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పదకొండు మండలాల ఎన్డీయే కూటమి పార్టీల మండల అధ్యక్షులు,కార్యదర్శులు,కూటమి పార్టీల సీనియర్ నాయకులు,క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇంచార్జీలు హాజరుకావాలని కోరారు వేదిక రంపచోడవరంలో ఆర్ పి ఫంక్షన్ హాల్,ఐటీడీఏ పీవో బంగ్లా ఎదురుగా అని తెలిపారు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కూటమి పార్టీల శ్రేణులు పార్టీల కండువాలు గాని జెండాలు తీసుకురాదదని విజ్ఞప్తి చేశారు

## బాలాజీ క్విజ్ పోటీలలో భాష్యం విద్యార్థుల ప్రతి భ




రేపల్లె (జనం రిపోర్టర్ ):వివా ఎడ్యుకేషన్ వాళ్ళు నిర్వహించిన నాలెడ్జి మాస్ట్రోలి 2024-25 విద్యా సంవత్సరానికి గాను స్థానిక రేపల్లె భాష్యం పాఠశాలలో 1నుండి 5వ తరగతి విద్యార్థులకు జనరల్ నాలెడ్జి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్ లో 376 మందికి గాను 24 మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపికయ్యారు. ఈ 24 మంది విద్యార్థులలో జిల్లా స్థాయిలో వివిధ పాఠశాలలకు సంబందించిన పిల్లలతో పోటీ పడగ 11 మంది విద్యార్థులు విజయం సాధించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన భాష్యం జోనల్ అధికారి హృదయ్ రాజ్ మాట్లాడుతూ ఈ విధమైన పోటీలను నిర్వహించడం ద్వారా పిల్లలలో జనరల్ నాలెడ్జి పట్ల ఉత్సాహం కలుగుతుందని మరియు పిల్లలు కొత్త విషయాలను తెలుసుకుని వాటిని అన్వేషంచడానికి ప్రోత్సహిస్తుందని తెలియజేసారు.ఈ పరీక్షలలో 1వ తరగతి-అద్విక,విద్యా శ్రీ 2వ తరగతి-రితన్య,సుశీన్ బాబు ,భార్గవ్ 3వ తరగతి -కీర్తన , ఉదయ్ తేజ్ 4వ తరగతి -జెస్సి ప్రియ,లక్కీ 5వ తరగతి -జివితేష్,యశ్విత శ్రీ లను బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి, ఛాంప్స్ ప్రధానోపాధ్యాయురాలు ఇందిర మరియు జనరల్ నాలెడ్జి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## పోలవరం నిర్వాసితుల వినతుల వెల్లువ, 41వ కాంటూరులో కలపాలంటూ కొన్ని గ్రామాల ప్రజల నిరసన



వెలేరుపాడు (జనం రిపోర్టర్ ):వెలేరుపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రామసభకు భారీ ఎత్తున నిర్వాసితులు హాజరవడం జరిగింది,గత నెలలో జనవరి 3న పోలవరం నిర్వాసితులకు మండల వ్యాప్తంగా 1857 మందికి పరిహారం అందించడం జరిగింది, ఈ యొక్క పరిహారాల్లో



ఇంకా చాలా మందికి పరిహారం అందించాల్సి ఉన్నా వివిధ కారణాల చేత ఆగిపోవడం నిర్వాసితులకు తల భారంగా మారింది, దీన్ని సులభతరం చేయడానికి ప్రభుత్వం కోటరామచంద్రపురం ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించడం జరిగింది, పి వో మాట్లాడుతూ నిర్వాసితులకు అన్నీ విధాలుగా న్యాయం చేస్తా అని చెప్పడం జరిగింది, మరియు మండల వ్యాప్తంగా 1980 వినతులు వచ్చాయని తహసీల్దార్ ఒక ప్రకటనలో చెప్పారు, మమ్మల్ని కూడా 41 వ కాంటూరు లో కలపాలంటూ యర్రబోరు, సుద్దగుంపు, పూచిరాల, నడిమిగోమ్ము కాలనీ, చాగరపల్లి, శివకాశిపురం మొదలైన గ్రామాల నిర్వాసితులు పెద్దయత్తున హాజరయ్యి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ప్రభుత్వం మారిన తరువాత కాంటూరు లెక్కలు ఏమి ఉండవు అని, 2022 గోదావరి వరదలు సంభవించినప్పుడు చంద్రబాబు పర్యటనకు వెలేరుపాడు వచ్చినపుడు నిర్వాసితులకు హామీ ఇచ్చారని,ఆ హామిని నెరవేర్చాలని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు,పి ఓ వచ్చేవరకు మేము ఇక్కడే బైట ఇస్తాము అని చెప్పడంతో,వచ్చిన పి ఓ 45 కాంటూరు గురించి మాకు ఏమి చెప్పలేదని ప్రస్తుతానికి 41 కాంటూరు నిర్వాసితులకు పెండింగ్ ఉన్న సమస్యలను తీరుస్తాం అని చెప్పడం తో కొంత గందరగోళంలో నిర్వాసితులు ఉండి పోయారు, మీరు కూడా వినతులు ఇస్తే తీసుకుంటాము అని చెప్పడంతో నిర్వాసితులు శాంతించారు, అలాగే 2017లో 18 సంవత్సరాలకు అటు ఇటు గా ఒక రెండు రోజులు తగ్గిన వారిని కూడా దరఖాస్తు చేసుకోమన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో పి ఓ కే, రాములు నాయక్, తహసీల్దార్ డీవీ, సత్యనారాయణ,యమ్ పి డి వో శ్రీహరి,ఆర్ ఐ భుజంగరావు, వి ఆర్ వోలు సంగీతరావు, వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్ హెచ్ ఆర్ సి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నర్మెట యాదగిరి

### నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



వరంగల్ (జనం రిపోర్టర్ ):నర్సంపేట (వరంగల్ జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నర్మెట యాదగిరి ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందించినట్లు వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సామాజిక ఉద్యమకారుడు నర్మెట యాదగిరిని గుర్తించి ఈ పదవిని అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన నర్మెట యాదగిరి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు గోరపూడి భాస్కరరావు, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రవి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు కిషోర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం నిజాయితిగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## నారాయణ లో వసంత పంచమి కార్యక్రమం.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో మంగళవారం చదువుల తల్లి సరస్వతి దేవికి విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి దేవి జన్మదినమైన వసంత పంచమి పురస్కరించుకొని కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ భార్గవి దేవి పాల్గొని చిన్నారి విద్యార్థులతో పాటు ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు అందించటం శుభ పరిణామమని పేర్కొన్నారు. ప్రముఖ అర్చకులు చిన్నారి విద్యార్థులకు అక్షరమాల దిద్దించి దీవెనలు అందించారు. పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం





రేపల్లె (జనం రిపోర్టర్ ): తెల్లవారు జామున కొమరవోలు గ్రామంలో లో ఎస్ సీ కుటుంబాలకు చెందిన 3 పూరిఇల్లు మంగళవారం షర్ట్ సర్కుట్ వలన అగ్నికి దగ్ధం అయినవి కావున నిజాంపట్నం జెడ్ పిటీ సి నర్రా సుబ్బయ్య రెవిన్యూ మినిష్టర్ అనగాని సత్యప్రసాద్ గారు మరియు వారి సోదరులు శివప్రసాద్ ఆదేశాల మేరకు వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేసి ప్రభుత్వం నుండి వచ్చే రాయతిలు వచ్చేలా చేస్తాం అని వారికి తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలి....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 04. స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును , అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సంధర్భంగా 36వ. డివిజన్ లో స్వచ్ఛ ఆటో గత కొన్ని రోజులుగా రెండు ట్రిప్పు లకు బదులుగా కేవలం ఒక ట్రిప్పు మాత్రమే పని చేస్తుండడం గమనించి హెచ్చరించారు. జి పి ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా స్వచ్ఛ ఆటో లు , ట్రాక్టర్ల పని తీరును ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సానిటరీ సూపర్ వైజర్లు , ఇన్స్పెక్టర్ లు సిబ్బంది పని తీరును పర్యవేక్షిస్తూ భాద్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. అలాగే 42 , 46 డివిజన్ లలో మురుగు నీటి కాలువలను పరిశీలించారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో లో డ్రైనేజ్ వ్యవస్థ పరిశీలించారు. నగర పాలక సంస్థ నిర్వహణకు వీలుగా ఆర్ %ఽ% బి శాఖ సహకార%శీ%తో డ్రైనేజ్ ను ప్రధాన మురుగు నీటి కాలువతో అను సంధానం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో నగర పాలక సంస్థ చేపట్టిన చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన నైట్ షెల్టర్ పరిశీలించి, ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ప్రధాన రహదారి డివైడర్ లలో పెరిగిన ముళ్ళ చెట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముళ్ళ చెట్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నుండి 5 ఇంక్ లైన్ వరకు కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎస్. ఇ. శివానంద్ , ఇ. ఇ. రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్ , కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



రేపల్లె (జనం రిపోర్టర్ ):త్వరలో జరగనున్న కృష్ణ గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాం ను మంగళవారం తాసిల్దార్ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు పరిశీలన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రం ఓపెన్ థియేటర్లో ఉన్న మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని మండలంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ బూతులు ఓటు వేయాల్సి ఉంటుందని వారు తెలియజేశారు ఎటువంటి అవార్డుచనీయ సంఘటన జరగకుండా ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు వెంట ఆర్ఐ రాంబాబు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## నందిగామ మున్సిపల్ చైర్మన్ గా మండవ కృష్ణకుమారి



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ ):నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ గా పదో వార్డు కౌన్సిలర్ మండవ కృష్ణకుమారి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కే బాలకృష్ణ ప్రకటించారు.ఎన్నికల అధికారి కే బాలకృష్ణ మాట్లాడుతూ మండవ కృష్ణకుమారి కు 15 మంది మద్దతు తెలుపగా, ఎక్స్ అఫీషియల్ మెంబర్ ఒకరితో



కలుపుకొని మొత్తం 16 మంది చేతులెత్తి ఆమోదం తెలిపారు అని అన్నారు. ఏపీ ప్రభుత్వ, విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , కౌన్సిలర్స్ ఆమోదంతోను మండల కృష్ణ కుమారి ని నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగిందని,మా కౌన్సిలర్లు ఇప్పటివరకు నాపై నమ్మకంతో గత రెండు రోజులుగా నా వెంటే ఉంటూ అధిష్టానం ఆదేశాల మేరకు నేడు చైర్ పర్సన్ ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజ్ కుమార్ ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....



రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం: ఫిబ్రవరి 04.గోదావరిఖని అడ్డగుంటపల్లి ఎన్ టి ఆర్ నగర్ 48వ. డివిజన్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ కి కొన్ని రోజుల క్రితం బైకు యాక్సిడెంట్ కాగా, మంచిర్యాల హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్డంగిలో క్యాన్సర్ డే దినోత్సవ ర్యాలీ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం వైద్యాధికారిని డాక్టర్ యామిని ప్రియా ఆధ్వర్యంలో క్యాన్సర్ డే సందర్భంగా గ్రామ పురవీధుల్లో క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో క్యాన్సర్ కు దారితీసే కారణాలు తెలుపుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో యామిని ప్రియా మాట్లాడుతూ ధూమపానం,గంజాయి,సారాయి,పుగాకు తదితర మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి బారినపడం జరుగుతుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ఆగిన రోడ్డు నిర్మాణ పనులు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుకున్నట్లు ఉంది. ప్రభుత్వం కోట్లు నిధులతో రోడ్డుకు నిధులు విడుదల చేయగా కాంట్రాక్టు నిర్లక్ష్యం వలన ఎక్కడి గొంగళి అక్కడే వదిలేసినట్లు తెలుస్తుంది. నవాబుపేట మండలంలోని అక్నాపూర్ గ్రామం నుండి నారేగూడ గ్రామనికి వెళ్ళే రోడ్డుపనుల్లో అక్నాపూర్ గ్రామం ఊరి చివరలో కొంత దూరం కంకర పోసి రోడ్డు వేయడం మరిచారు.కాంట్రాక్టర్ అసమర్థతతోనే రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. అక్నాపూర్ గ్రామం నుండి నారేగూడ వెళ్లే నూతన రోడ్డు వేయడానికి నిధులు మంజూరయ్యాయి. పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ రోడ్డుకు మట్టి దొరుకడం లేదని దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం రాత్రింబవళ్లు చించల్ పేట్ నుండి అక్నాపూర్ గ్రామ ప్రజలు ఉపాధి పనినిమిత్తం హైదరాబాద్ వెళ్లే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.రాత్రి వేళలో కంకర మీద ప్రయాణం చేయలేక ద్విచక్ర వాహనదారులు జారీపడి ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. రెండు సంవత్సరాలకు పైగా గడుస్తున్నా ఇంకా రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు మధ్యలోనే వదిలేశారని పలువురు ఆరోపిస్తున్నారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం దక్కడం లేదని అక్నాపూర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలా నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డు పనులను ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని వాహనదారులు కోరుచున్నారు.



## భూ సమస్యలతో పాటు ఇతర సమస్యల పై అవగాహనా కలిపించుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ

# బాద్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):మంగళవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా లో నూతనంగా విదుల లో చేరిన 34 మంది జూనియర్ అసిస్టెంట్ లకు అవగాహనా కార్యక్రమము ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా స్వామ్యం లో రెవెన్యూ లో పని చేయటమంటే చాల బాధ్యతతో పని చేయాల్సిన అవసరముందని, రెవెన్యూ ఒక్కటే కాదు, ఇతర శాఖ లపై అవగాహనా కలిగి ఉండాలని, తెలంగాణా చట్టాలపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. భూ సమస్యలు ఉంటేనే ప్రజలు వస్తారని, వారు ఎందుకు వచ్చారు, ఏమి సమస్య ఉంది, అన్ని వివరాలు పూర్తి స్తా యి లో తెలుసుకొని ముందుకు వెళ్ళాల్సి ఉంటుందని అన్నారు. సి సి ఎల్ ఎ రూల్స్ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ






అంశాలలో అవగాహనా కలిగి ఉండాలని, ప్రజల సమస్యలను సానుకులతతో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ (రిటైరేడ్ ) సురేష్ పొద్దార్ రెవెన్యూ రికార్డ్స్, ఫైల్ సిస్టం, ఇనాం, ప్రభుత్వ భూమి, క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు ,భూ రికార్డులు , తెలంగాణా వివిధ చట్టాల అమలు తీరుపై అవగాహనా కలిపించారు.ఈ కార్యక్రమమలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఎ ఓ ఫర్హీన , జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆఫిడవిడితో పోలీస్ వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు, దర్యాప్తులో తేలిన కేసు, వ్యక్తి పై చట్టరీత్య చర్య.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం :ఫిబ్రవరి 04. గోదావరిఖని కాకతీయ నగర్ చెందిన నరసింగోజు రాజేష్ కుమార్ ఈ వ్యక్తి తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ చూపించి, పోలీస్ వెరిఫికేషన్ కొరకై దరఖాస్తు చేసుకోగా పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు తనపై దర్యాప్తు చేసి, ఒక్క క్రిమినల్ కేసు ఉందని వివరాలు వెల్లడించి, అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేయవలసిందిగా గోదావరిఖని వన్ టౌన్ పోలీసు వారిని సూచించగా, అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలు తప్పుడు ధ్రువపత్రాలు చూపి సర్టిఫికెట్లు పొందాలి అనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అధికారి తెలిపారు.

## ఏజెన్సీ రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో హృద్రోగులకు విలువైన మెడిసిన్

### ఎమ్మెల్యే శిరీష దేవి చొరవతో అందుబాటు



రాజవొమ్మంగి,రంపచోడవరం(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర ఔషదాలు అందుబాటులో ఉండేలా తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గనికే పెద్ద ఆసుపత్రి అయిన రంపచోడవరంలో ఔషద , మౌలిక వసతులు, వైద్యులు కొరత కొరకు ఆమె శాసనసభలోను,జిల్లా కలెక్టర్ వారికి విన్నవించారు. ఈ క్రమంలో ఇటీవల ఏరియా ఆసుపత్రి కి విచ్చేసిన కేంద్ర పరిశీలన బృందానికి సైతం ఇక్కడ అందుబాటులో ఉండాల్సిన అత్యవసర ఔషధాలు కొరకు తెలియజేసారు. దీంతో ఏరియా ఆసుపత్రి కి గుండెకు సంబంధిత రోగులకు అత్యవసరమైన అత్యంత ఖరీదైన టెనిక్ట్ ప్లేజ్ ఇంజక్షన్ మంగళవారం నుండి అందుబాటులోకి వచ్చింది. దీనిని హృద్రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

## టీడీపీ కుటుంబంలో ఎలాంటి విభేదాలు లేవు

### నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ గా కృష్ణకుమారిని ఎన్నుకున్నాం

### టీడీపీలో అభిప్రాయ భేదాలంటూ కొంతమంది దుష్ప్రచారం

### నా అభిప్రాయాలను పార్టీ అధిష్టానానికి వివరించా

### గత వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై చర్యలు తప్పవు : ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ ):నందిగామ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. అధిష్టానం ఆదేశాలతో అందరూ కృష్ణకుమారిని ఛైర్మన్‌గా ఎన్నుకున్నామని తెలిపారు. "టీడీపీలో అభిప్రాయ బేధాలు అని కొంత మంది ప్రచారం చేశారు. మా టిడిపి కుటుంబంలో ఎటువంటి విభేధాలు లేవు, నా అభిప్రాయాలను పార్టీ అధిష్టానానికి వివరించాను. వారు అన్నీ పరిశీలించి కృష్ణకుమారి పేరును ఛైర్మన్‌గా ఎంపిక చేశారు. కొంతమంది కావాలనే మాపై అసత్య ప్రచారం చేశారు" అంటూ మండిపడ్డారు. ఓటింగ్ జరగదంటూ వైసీపీ సభ్యులు పద్ద ఆనందం ఆవిరి అయ్యిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ ద్వారా మున్సిపల్ ఛైర్మన్ టీడీపీ దక్కించుకుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే సుమారు 4 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నందిగామ మున్సిపాలిటీలో చేసి చూపించామన్నారు. నందిగామను అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారని ఆరోపించారు. వాటి పై విచారణ చేసి తప్పకుండా తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సౌమ్య వెల్లడించారు.



### ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలి: సౌమ్య

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలని, కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. మంగళవారం కాకాని నగర్ కార్యాలయంలో కూటమి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునిగా గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరావు ని నియమించినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేసింది. కనీసం ఒకటో తేదీన జీతాలు కూడా అందించలేకపోయింది. నాడు మద్యం దుకాణాల వద్ద గురువులకు విధులను కేటాయించిన పరిస్థితి. వివిధ యాప్‌లతో టీచర్లను ఉక్కిరిబిక్కిరి చేసేవారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత బాధ్యత కూడా వారిపై పెట్టి చులకనగా చూసేవారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఉపాధ్యాయులను గౌరవిస్తూ పాలన సాగిస్తున్నారు. టీచర్ల మద్దతుతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పెద్దలు నిర్ణయించిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



రంగారెడ్డి జిల్లా(జనం రిపోర్టర్ ):శంకర్‌పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ యోగేష్ నాయక్ ను మంగళవారం ఆయన కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని కమిషనర్ ను కోరారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి ఉన్నారు.

## డబుల్ రోడ్డు నిర్మాణంలోనాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### కాంట్రాక్టర్ తో ఇంజనీరింగ్ అధికారుల కుమ్మక్కు

### జే.ఇ. నిర్లక్ష్యంతో ఇష్టారాజ్యంగ రోడ్డు నిర్మాణ పనులు

### కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి

### బీజేపీ సీనియర్ నేత అమరగాని ప్రదీప్ కుమార్ డిమాండ్



జూలపల్లి,(జనం రిపోర్టర్ ):జూలపల్లి నుండి కాచాపూర్ డబుల్ రోడ్డు నిర్మాణంలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణపు పనులు చేస్తున్నారని, రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని బిజెపి సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జూలపల్లి నుండి పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు చేశామని మా ఉద్యమాలకు స్పందించిన ప్రభుత్వం 19.80 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని,ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో ఫీల్డ్ మీద ఉండి పనులు చేయించాల్సిన స్థానిక జూనియర్ ఇంజనీర్ నవీన్ ఆఫీస్ రూమ్ లో కూర్చొని రికార్డులు చేసి బిల్లులు చేస్తాడనే ధీమాతో, ఇంజనీరింగ్ అధికారుల అండదండలు ఉన్నాయణే ధైర్యం తోనే కాంట్రాక్టర్ తనకు నచ్చిన రీతిలోనిర్మాణపు పనిచేస్తున్నారని ఆరోపించారు. ధనార్జణే ధ్యేయంగా కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ప్రజాప్రతినిధులకు వాటాలు ముట్టిన కారణంగానే ఈ నిర్మాణపు పనులపై నిర్లక్ష్య వహిస్తున్నారని, ఎన్నో ఏండ్ల పోరాటం తర్వాత మంజూరైన ఈ రోడ్డు నిర్మాణం స్థానిక ప్రజాప్రతినిధులు ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ ఉమ్మడి నిర్లక్ష్యం కారణంగా ఈ రోడ్డు మూలాల ముచ్చట గాని నిలిచిపోనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణంలో పకడ్బందీగా నాణ్యత ప్రమాణాలు పాటించి పాటిస్తూ నిర్మాణపు పనులు చేపట్టాలని లేనిపక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించైనా ఇంజనీరింగ్ అధికారుల కాంట్రాక్టర్ల భరతం పడతామని హెచ్చరించారు. ఆయన వెంట బిజెపి నాయకులు పెద్దోళ్ల ఐలయ్య,దొడ్ల రాజిరెడ్డి,బొజ్జ సంపత్,కంచి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



మొగల్తూరు ఫిబ్రవరి 4 జనం రిపోర్టర్:ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతు గా నరసాపురం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదేశాల మేరకు కూటమి నాయకులు మంగళవారం మొగల్తూరు మండలంలో ప్రచారం నిర్వహించారు. ముత్యాలపల్లి, కాళీపట్నం, పాతపాడు జగన్నాధపురం, జగన్నాధపురం, నీటి తిప్ప గ్రామాల్లో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27 జరిగే ఎన్నికలలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు నిప్పులేటి తారక రామారావు, లక్కు బాబి, కొప్పాడ నాగరాజు, వాటాల దుర్గరాజు, దొంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట కోసం అనమర్లపూడి. తంగెలమూడి రైతు పొలాలకు నీళ్లు



పెదకాకాని((జనం రిపోర్టర్ ):పెదకాకాని మండలం అనుమర్లపూడి, తంగ్గెళ్లమూడి గ్రామాల రైతులు పండించే పంటకు సరైన సమయంలో నీరు రాక పండించే పంట ఎండిపోతుందని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు ధూళిపాళ్ళ నరేంద్ర కూమార్ గారి దృష్టికి ఈ రెండు గ్రామాల రైతులు తీసుకురాగా కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చిన మాట కోసం ఈరోజు నీటి పారుదుల అధికారులను కొమ్మూరు కాలువ , కోపల్లె గుడివాడ ,నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ గ్రామాలకు నీరు అందించడం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలు తయారు చేయుటకు పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు అధికారులను పంపించినారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంటకు నీరు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్న శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారికి అనుమర్లపూడి, తంగ్గెళ్లమూడి గ్రామాల రైతులు హర్షధ్వానాల ద్వార ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా భద్రావతి సమేత భావన ఋషి కళ్యాణం



నర్సాపురం, ఫిబ్రవరి 4 జనం రిపోర్టర్: నర్సాపురం పట్టణంలోని 24వ వార్డు రుస్తుంబాద లో వేంచేసియున్న శ్రీ లక్ష్మి గణపతి, శ్రీ భద్రావతి భావనారుషి ఆలయంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం- భద్రావతి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా గణపతి పూజ, అఖండ



దీపారాధన, హెూమం , వెండి , చామంతి పుష్పము లతో అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి గ్రామానికి చెందిన పదం వెంకటరమణ, పూజితామణి దంపతులు కళ్యాణాన్ని జరిపారు. శూలాల సంబరం, అఘోర డాన్సులతో ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణతో మారుమ్రోగింది.

## పెద్దపల్లి జిల్లా బిజెపి నూతన అధ్యక్షున్ని కలిసిన బిజెపి నాయకులు



జూలపల్లి,(జనం రిపోర్టర్ ): పెద్దపల్లి జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులు గా ఎన్నికైన కర్రే సంజీవ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపి, జూలపల్లి మండల బీజేపీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంకణాల జ్యోతిబాస్,తీగల అశోక్ గౌడ్, అల్లాడి శేఖర్,బుర్ర సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ప్రభ చంద్రప్రభ వాహనము పై ఊరేగిన శ్రీ చక్ర శ్రీనివాసుడు







నార్పల / ఫిబ్రవరి 4(జనం రిపోర్టర్) రథసప్తమి సందర్భంగా మండల కేంద్రంలో ని తిక్క స్వామి ఆశ్రమంలో వెలసిన శ్రీ చక్ర శ్రీనివాసుడు ఉదయం సూర్యప్రభ వాహనము పై మరియు సాయంకాలం చంద్రప్రభ వాహనంపై ఊరేగింపుగా గ్రామోత్సవమును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ గ్రామోత్సవములో భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. రథసప్తమి శుభ సందర్భంగా వేకువజామున స్వామివారికి పంచామృత అభిషేకము, గణపతి పూజ తదితర పూజా కార్యక్రమములు పండితులు మాడుగుల రఘునాథ శర్మ ఆధ్వర్యంలో జరిగినవి. స్వామివారి సేవల యందు సేవకులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు. సేవలో పాల్గొన్న భక్తాదులందరికి తీర్థ ప్రసాదాలు ఆలయ కమిటీ వారు వితరణ చేయడం జరిగినది. స్వామివారి సేవలలో గవ్వలసుబ్బయ్య, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మదమంజి ప్రతాప్ చౌదరి, చాకలి నారాయణప్ప, ఇటికాల సూర్యనారాయణ, చింతా రామకృష్ణ, రాంబాబు, కుల్లాయప్ప, లక్ష్మీనారాయణ, సత్యసాయి భజన బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాలలను అణిచివేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### శాసనమండలి ఆమోదాన్ని ఉపసంహరించుకోవాలి

### ఎఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కుట్ర

### ఎమాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):మాలలను అణిచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య అన్నారు ఈ మేరకు తెలంగాణ శాసనమండలిలో రిజర్వేషన్ బిల్లును ఆమోదించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు ప్రతి మాల సైనికుడు రిజర్వేషన్లు ఆమోదిస్తే తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తారని అన్నారు 2011 ప్రకారం రిజర్వేషన్లు ఏ విధంగా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణనాల్లో పూర్తి వివరాలు ఉన్నాయని 2024 ప్రకారం అమలు చేయకుండా 13 సంవత్సరాల గ్యాబ్ తో ఏ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తారని ఆందోళన చెందారు అసెంబ్లీలో కూడా బిల్లు పాస్ చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు మాలలు దళితులంతా ఐక్యంగా ఉండాలని భావనతో ఉన్నారని రిజర్వేషన్ చేయాలని భావిస్తే 2024 జనాభా లెక్కల ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు మాలల సహనాన్ని ఓపికను రేవంత్ రెడ్డి సర్కార్ పరీక్షిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాలలపై విషం చిమ్ముతున్నారని అన్నారు తక్షణమే రిజర్వేషన్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని లేకుంటే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు దీనిపై మాలల కార్యచరణ త్వరలో సిద్ధమవుతుందని జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## అడ్లూరి బక్కయ్య జ్యోతి స్మారకర్థంగా వాలీబాల్ పోటీలు నిర్వహించిన అడ్డూరి బానయ్య....

### పోటీలో గెలుపొందినవారికీ బహుమతి, ట్రో పీని అందజేసిన రామగుండం సిఐ టి. ప్రవీణ్, అంతర్గాం ఎస్ఐ బి.వెంకట్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 04. అంతర్గాం మండలం ఆకనెపల్లి గ్రామంలో అడ్డూరి మెమోరియల్ వాలిబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు చదువూతో తో పాటు క్రీడల్లో రాణించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి, మానసిక ఉల్లాసానికి, శారీరక దేహ దారుఢ్యనికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని రామగుండం సిఐ టి.ప్రవీణ్ కుమార్ అన్నారు. అడ్లూరీ బక్కయ్య, జ్యోతమ్మ స్మారక, అడ్లూరీ మెమోరియల్ స్మారక వాలీబాల్



పోటీలను అడ్లూరీ బాణయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అకేనపల్లి గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 21 జట్లు పాల్గొనగా అడ్లూరి మెమోరియల్ సభ్యులు క్రీడాకారులకు మంచినీరు , బోజనాలను ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు గాదె సుధాకర్ టీషర్ట్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ బి.వెంకట్, మె టర్నరీ డాక్టర్ అడ్లురి పరిమళ హాజరై మాట్లాడుతూ.. అడ్లూరి బాణయ్య తన తల్లిదండ్రుల పేరుమీద అడ్లురి మెమోరియల్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అల్లూరి బాలయ్య, తన కుమారుడు కరుణాకర్ ను అభినందిస్తున్నమని, కని పెంచిన తల్లిదండ్రుల స్మారక0గా వారి పేరు మీద వాలీబాల్ టోర్నీ నిర్వహించి వారిని స్మరించుకోవడం గొప్ప విషయమని, వీరు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వస్తరనీ, దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని ,ఇలాంటి పోటీలను, అందివచ్చిన అవకాశాలను, అందిపుచ్చుకొని, యువత వారి భవిష్యత్తును గొప్పగా మలుచుకొని కన్నవారికి, ఉన్న ఊరికి ,దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన ఆకెన పల్లి విజేత జట్టుకు విన్నర్ కప్ తో పాటు పది వేల రూపాయలు, రన్నరప్ గా నిలిచిన సుల్తానాబాద్ జట్టు కు రన్నరప్ ట్రోఫీ తో పాటు ఐదు వేల రూపాయల ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడ్లూరి బానయ్య , అడ్లూరి కరుణాకర్, గాదె సుధాకర్, గ్రామ ప్రజలు, యువకులు, క్రీడాకారులు, పెద్దయెత్తున తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమాన్ని కి తరలిరావాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పిలుపు




మడకశిర (జనం రిపోర్టర్ ):ఫిబ్రవరి 7వ తేదీ న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం నిర్వహించే ఎస్ సి వర్గీకరణ పై లక్ష డప్పులు,వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంత రం మడకశిర తాలూకా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి కే. భూతన్న, జిల్లా కార్యదర్శి వి.ఎన్. మాలింగప్ప, సీనియర్ నాయకులు డాక్టర్ రంగస్వామి అధ్యక్షులు ఎం ఆర్ రంగనాథ్, కోశాధికారి నగేష్ తదితరులు కలిసి మందకృష్ణ మాదిగ, లక్ష డబ్బులు వేయి గొంతులు పోస్టర్స్ విడుదల చేసారు

# నాటు సారా ధ్వంసం ఇద్దరు వ్యక్తుల అరెస్టు



వేటపాలెం ఫిబ్రవరి 4 ( జనం రిపోర్టర్) మండల పరిధిలోని దేశ పేట పంచాయతీ వివేకానంద కాలనీ లో నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం రాగా వేటపాలెం ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తన సిబ్బందితో తనిఖీ చేశారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు అనుమానితం గా తిరుగుతుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిని పట్టుకుని, పరిశీలించగా నాటు సారా తయారు చేస్తున్నట్లు గమనించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో ప్లాస్టిక్ చెరకులో 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా మనుపాటి మాధవరావు సూచనల మేరకు బోగిరి భరత్, లాజరు అనే ముగ్గురు ఈ సారా తయారు చేస్తున్నామని తెలిపారన్నారు. వీరిద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని, మూడవ వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఈ దాడిలో పోలీసు సిబ్బంది కూడా సహకరించినట్లు వేటపాలెం ఎస్ ఐ ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఎమ్మెల్యే ధూళిపాళ్లకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు.







పొన్నూరు ఫిబ్రవరి 4. జనం రిపోర్టర్:పెదకాకాని మండలం అనుమర్లపూడి, తంగ్గెళ్లమూడి గ్రామాల రైతులు పండించే పంటకు సరైన సమయంలో నీరు రాక పండించే పంట ఎండిపోతుందని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ధూళిపాళ్ళ నరేంద్ర కూమార్ దృష్టికి ఈ రెండు గ్రామాల రైతులు తీసుకురాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చిన మాట కోసం మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులను కొమ్మూరు కాలువ , కోపల్లె గుడివాడ ,నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ గ్రామాలకు నీరు అందించడం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలు తయారు చేయుటకు పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారులను పంపించినారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంటకు నీరు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్న శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారికి అనుమర్లపూడి, తంగ్గెళ్లమూడి గ్రామాల రైతులు హర్షధ్వానాల ద్వార ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఫేస్ బుక్ లో తప్పుడు పోస్ట్ పెట్టే వారిపై ఫిర్యాదు

### తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు




వేటపాలెం, ఫిబ్రవరి 4 (జనం రీపోటర్ ): చీరాల నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జిగా మంత్రి గొట్టిపాటి రవి ను నియమిస్తున్నారని ఆయన ఫోటోతో ఫేస్ బుక్ లో ఆమంచి ఫాలోయర్స్ చీరాల అనే పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వేటపాలెం మండల టిడిపి నాయకులు పల్లపోలు శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై విచారించి తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేయాలని టిడిపి నాయకులు




కోరారు. ప్రశాంత వాతావరణంలో సాగుతున్న పాలనను భంగం కలిగించి ప్రజల మధ్య వివాదాలు లేపేందుకు ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని వీరి పై చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, దోగుపర్తి బాలకృష్ణ, ఆవుల అశోక్, పోతురాజు, ఉమ్మిటి శంకర్రావు, నాగు, జనసేన నాయకులు మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈఈయంటి మెయిన్స్ పరీక్షలో సజ్జా దివ్యశ్రీకి మండల ప్రథమ స్థానం



వేటపాలెం ఫిబ్రవరి 4 ( జనం రిపోర్టర్) : గత నెల 19వ తారీఖున ఆన్‌లైన్‌లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎడ్యుకేషనల్ ఎఫిఫని మెరిట్ టెస్ట్ (ఈ. ఈ.యం. టి.) మెయిన్స్ పరీక్షలో పందిళ్ళపల్లి హైస్కూల్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి సజ్జా దివ్యశ్రీ కి వేటపాలెం మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు అధ్యక్షతన మంగళవారం అభినందన సభ నిర్వహించారు. శేఖరరావు మాట్లాడుతూ %ొ% నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ అని, ఈ సంస్థ 2012 వ సంవత్సరం నుండి యస్. సి. ఈ. ఆర్. టి సహకారంతో గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏడో తరగతి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను చిన్నతనం నుండే ఆన్లైన్ డిజిటల్ పోటీ పరీక్షల్లో సిద్ధం చేసేందుకు ప్రిలిమ్స్ స్థాయిలోనూ, మెయిన్స్ స్థాయిలోనూ పోటీ పరీక్షలను నిర్వహిస్తూ, విద్యార్థులలో కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, సమయ నిర్వహణ వంటి నైపుణ్యాలను పెంపొందించడమే ఈ సంస్థ లక్ష్యమని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన సజ్జా దివ్యశ్రీ కి మెమెంటో, సర్టిఫికేటు, బహుమతిని మండల విద్యాధికారి చేతుల మీదుగా త్వరలో అందజేయబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, ఓల్డ్ స్టూడెంట్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, కార్యదర్శి దశరథ రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, పదవ తరగతి టీచర్స్ గుంటూరు శివశంకర్, ఉమ్మిటి. వేణుగోపాలరావు, బత్తుల నీలిమ, చెరుకూరి భవానీ దేవి, కొండేపి హరీష్ కుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## రథసప్తమి వేడుకల లో శ్రీ వారి ఊరేగింపు





వేటపాలెం ఫిబ్రవరి 4 ( జనం రిపోర్టర్) మండల పరిధిలోని రావూరుపేట శ్రీ దేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు రథసప్తమి పర్వదిన సందర్భంగా శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో చెన్నకేశవ స్వామి కి విశేష పూజలు నిర్వహించారు. తదుపరి 8 గంటల నుండి సూర్య ప్రభ వాహనం, శేష వాహనం గరుడ వాహనం హనుమంత వాహనం చక్రస్నానము కల్పవృక్ష వాహనము సర్వభూపాల వాహనము చంద్రప్రభ వాహనం లపై పై స్వామివారిని కొలువు తీర్చి పురవీధుల్లో భక్తుల దర్శనార్థమై ఊరేగించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు



గట్టా రమేష్, దోగి పర్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి అనుమాల శెట్టి వెంకట సురేష్, సహాయ కార్యదర్శి శిఖాకొల్లి సూర్య ప్రకాష్, కోశాధికారి దోగుబత్తి బాలకృష్ణ మరియు సలహా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీనివాస యోగా లైఫ్ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు

చోడవరం :శ్రీనివాస యోగా లైఫ్ స్కిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యోగా గురువు అర్రేపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా సామూహిక సూర్య నమస్కారాలు యోగాసనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస యోగా లైఫ్ స్కిల్స్ స్టూడెంట్స్ వాసవి యూత్ క్లబ్. వాకర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు . అలాగే కస్తూరిబాయ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు . 40 మంది విద్యార్థులకు అడపా భూలక్ష్మి కాంపక్స్ బాక్సులు అందజేశారు.అలాగే ఇక్కడ వచ్చిన వాళ్ళందరికీ అమృత ఆహారం శ్రీనివాస యోగా లైఫ్ స్కిల్స్ స్టూడెంట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పి వి రమణమూర్తి,బత్తుల శ్రీనివాస్ ,భూలక్ష్మి, రత్న శ్రీదేవి, నాగేశ్వరి, కొత్త రాజు , జ్యోతి, కిరణ్మాయి,దేవి తదితరులు పాల్గొన్నారు

## 'ఫీజు పోరు' మార్చి 12కు వాయిదా అనకాపల్లి పార్లమెంటు పరిశీలకు ధర్మ శ్రీ

చోడవరం :విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈనెల 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమాన్ని మార్చి 12వ తేదీకి వాయిదా వేసినట్లు అనకాపల్లి పార్లమెంటు పరిశీలకుడు కరణం ధర్మశ్రీ మంగళవారం తెలిపారు. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, మా 'ఫీజు పోరు' కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరినా,ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఆ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత, మార్చి 12వ తేదీన 'ఫీజు పోరు' నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## లిబియా నిర్బంధం నుండి బయటపడిన 16మంది కార్మికులు ..



ట్రిపోలి : లిబియా సిమెంట్ ఫ్యాక్టరీలో నిర్బంధానికి గురైన 16 మంది కార్మికులు మంగళవారం భారతదేశానికి బయలుదేరనున్నారు. పది నెలలుగా లిబియాలో చిక్కుకుపోయిన కార్మికులు భారత్ వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు సంబంధిత వర్గాలు మంగళవారం ప్రకటించాయి. లిబియా సిమెంట్ కంపెనీకి చెందిన బెంఘాజీ ప్లాంట్‌లో జైలులాంటి పరిస్థితుల్లో 16మంది భారతీయ కార్మికులు నిర్బంధించబడిన సంగతి తెలిసిందే. అధిక పనిగంటలు, అస్థిరమైన వేతనాలతో తమ యజమాని కాంట్రాక్ట్ ఒప్పందాన్ని ఉల్లంఘించారంటూ నిరసన వ్యక్తం చేశారు. వీరంతా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు. భారత్ నుండి దుబాయ్ మీదుగా లిబియా వెళ్లేందుకు కాంట్రాక్టర్ అబూబక్కర్ (లిబియా దేశస్తుడు) సాయం చేశారని కార్మికులు మీడియాకు తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌లో వేతనాల్లో కోతను గమనించామని, అప్పటి నుండి ఇబ్బందులు ప్రారంభమయ్యాయని తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన మిథిలేష్ విశ్వకర్మ చెప్పారు. ఎనిమిదిన్నర పనిగంటలను పెంచారని, దీంతో నాలుగు నెలల క్రితం కంటే రెట్టింపు పనిగంటలయ్యాయని అన్నారు. షిఫ్టులతో ఒక్కోసారి అర్థరాత్రి దాటిపోయేదని అన్నారు. పనిగంటలను తగ్గించాలని, వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని సెప్టెంబర్‌లో తాము నిరసన చేపట్టామని, అదే సమయంలో కాంట్రాక్టర్ దుబాయ్ నుండి పారిపోయారని అన్నారు. కార్మికుల్లో ఇద్దరిని కొట్టారని విశ్వకర్మ తెలిపారు. ఈ ప్లాంట్‌లో దక్షిణాసియాకు చెందిన పలువురు కార్మికులు పనిచేస్తున్నారని, నిరసన సమయంలో వారు ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించారని అన్నారు.

## డబుల్ ఇంజన్లు క్రాష్ అయ్యాయి : అఖిలేష్ యాదవ్



న్యూఢిల్లీ : పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన బడ్జెట్ ప్రసంగంపై మంగళవారం లోక్‌సభలో చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, ఎంపి అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్తగా ఏమీ లేదు అని అన్నారు. మోడీ ప్రభుత్వం సాధించిన వివరాలేవీ రాష్ట్రపతి ప్రసంగంలో లేవని అఖిలేష్ విమర్శించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేపదే డబుల్ ఇంజన్లు అని చెబుతుంది. ఆ డబుల్ ఇంజన్లు క్రాష్ అయ్యాయి. దేశంలో అభివృద్ధిని తీసుకువస్తామన్న వారి వాగ్ధానాలను నెరవేర్చడంలో ఈ డబుల్ ఇంజన్లు విఫలమయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మెట్రోలు, హైవేలు సమాజ్‌వాది పార్టీ హయాంలోనే అభివృద్ధి అయ్యాయని ఆయన నొక్కి చెప్పారు. కాగా, పార్లమెంటు సమావేశాల సందర్భంగా సభలో ఇటీవల జరిగిన మహాకుంభ మేళా విషాదాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాట వల్ల ఎంతో మంది చనిపోయారు. వారి మృతదేహాలను ట్రాక్టర్ ట్రాలీతో పైకి లేపారు. ఈ తొక్కిసలాటలో ఎంతమంది చనిపోయారనే వివరాలను యోగి ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు? అని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. ప్రభుత్వం బడ్జెట్ గణాంకాలను వెల్లడించినట్లు.. మహాకుంభమేళాలో చనిపోయిన వారి సంఖ్యను కూడా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మహాకుంభమేళాకు సంబంధించి యోగి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అఖిలేష్ డిమాండ్ చేశారు.

## వక్ఫ్ బిల్లుని తిరస్కరిస్తున్నాం



న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) బిల్లుని ముస్లిం కమ్యూనిటీ తిరస్కరిస్తోందని ఎఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. సోమవారం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలో ఆయన పాల్గన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ బిల్లుని ముస్లిం కమ్యూనిటీ పూర్తి తిరస్కరించిందని అన్నారు. ఈ బిల్లు అమలుతో దేశం 1980, 1990ల్లోకి తీసుకువెళుతోందని అన్నారు. "నేను ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. మీరు ప్రస్తుత రూపంలో వక్ఫ్ చట్టాన్ని అమలు చేస్తే, అది ఆర్టికల్ 25,26 మరియు 14ను ఉల్లంఘించినట్లు అవుతుంది. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటుంది. ఇక ఏమీ మిగలవు. ఈ చర్య దేశంలో సామాజిక అస్థిరతకు దారితీస్తుంది. ఈ బిల్లుని ముస్లిం కమ్యూనిటీ తిరస్కరించింది. గర్వించదగిన భారతీయ ముస్లింగా నేను మసీదులో, దర్గాలో ఒక్క అంగుళం కూడా వదులు కోను.. అందుకు అనుమతించను" అని ఒవైసీ స్పష్టం చేశారు.

## ఈసీపై కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ : ఆప్ చీఫ్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నిక సంఘంపైనా, ఢిల్లీ పోలీసులపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పోలీసులు, ఈసీ బిజెపికి మద్దతు ఇస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. బిజెపి నేతలు ఎన్నికల నిబంధనల్ని తుంగలో తొక్కి.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఓటర్లకు మద్యం, మనీ ఆశ చూపిస్తున్నారు. పైగా గూండాయిజం చేస్తున్నారు. బిజెపి నేతల ఆగడాలను ప్రశ్నించిన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కేసు నమోదు చేశారు. బిజెపి నేతల ఆగడాల్ని ఆపేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు, ఎన్నికల సంఘం కేసులు నమోదు చేస్తోందని కేజ్రీవాల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, బిజెపి నేత రమేష్ బిదూరి, ఆయన కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రక్రియను ఆటంకం కలిగిస్తున్నారు. ఎన్నికల నిబంధనలను యధేచ్ఛగా వుల్లంఘిస్తున్నారు. ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ని ఉల్లంఘించిన సభ్యులపై ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఢిల్లీ సిఎం అతిషి ప్రశ్నించారు. అయితే అతిషినే ఎన్నికల నిబంధనల్ని ఉల్లంఘించారంటూ ఆమెపైనే కేసు నమోదు చేసినట్లు సౌత్ ఈస్ట్ ఢిల్లీ డిసిపి తెలిపారు.

# టూర్‌కీ ఉంది ఓ ట్యాక్స్!




ఏపీ సెంట్రల్ డెస్క్: ఒత్తిడితో కూడుకున్న జీవితం నుంచి కాస్తంత సేద తీరడానికి ప్రస్తుతం దాదాపు ప్రతి ఒక్కరూ వివిధ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తున్నారు. కొత్త ప్రదేశాలను చూడాలని.. చిల్ కావాలని కోరుకోనివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఎవరి ఆర్థిక స్థోమతలను బట్టి వారు దేశీయ, విదేశీ పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా విదేశాలకు అత్యధిక సంఖ్యలో వెళ్తున్నవారిలో భారతీయులు కూడా ఉంటున్నారు. ప్రపంచ పర్యాటకులు అత్యధికంగా సందర్శిస్తున్న వాటిలో బాలి (ఇండోనేషియా), బ్యాంకాక్ (థాయ్‌లాండ్), వెనిస్ (ఇటలీ), బార్సిలోనా (స్పెయిన్), యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) తదితర ప్రాంతాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు వెళ్లాలనుకుంటున్నవారిని పర్యాటక పన్నులు (టూరిస్టు ట్యాక్సెస్) కలవరపెడుతున్నాయి. విదేశాల్లోనే కాకుండా మనదేశంలోని ప్రముఖ వేసవి విడిది కేంద్రం.. కొడైకెనాల్‌లోనూ పర్యాటకులపై గ్రీన్ ట్యాక్స్ విధిస్తుండటం గమనార్హం.

పర్యాటక పన్ను ఎందుకంటే..

పర్యాటక పన్నులనేవి కొత్తగా వచ్చిన కాన్సెప్ట్ కాదు. గత కొన్నేళ్లుగా, ఆమ్‌స్టర్‌డామ్, వెనిస్, బాలి తదితర నగరాలు పర్యాటక పన్నును వసూలు చేస్తున్నాయి. అక్కడ పర్యాటకుల తాకిడికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాలను కల్పించడానికి, ఆయా నగరాల్లో ఇతర వసతుల కల్పనకు, పరిశుభ్రంగా ఉంచడానికి పర్యాటక పన్ను విధిస్తున్నాయి. అలాగే పర్యాటకులను ఆకట్టుకోవడానికి ఆయా కార్యక్రమాలను నిర్వహించడానికి నిధులు అవసరం కాబట్టే తాము పర్యాటక పన్నును వసూలు చేస్తున్నామని ఆయా నగరాలు చెబుతున్నాయి. ఓవర్ టూరిజంతో వచ్చే ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికే తాము టూరిస్టు ట్యాక్స్ వసూలు చేస్తున్నామని పేర్కొంటున్నాయి. ఇప్పటికే యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఎడిన్‌బర్గ్ నగరం వచ్చే ఏడాది జూలై నుంచి పర్యాటక పన్నును వసూలు చేస్తామని ప్రకటించింది. ఎడిన్‌బర్గ్ బాటలోనే మరికొన్ని నగరాలు కూడా నడవడానికి సిద్ధమవుతున్నాయి.

కలవరపెడుతున్న ఓవర్ టూరిజం..

కొన్ని దేశాలు పర్యాటకుల రాకపై ఆందోళన చెందుతుంటే మరికొన్ని దేశాలు ఓవర్ టూరిజం సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఆయా పర్యాటక ప్రాంతాల్లో ఉన్న మొత్తం జనాభా కంటే కొన్ని రెట్ల సంఖ్యలో పర్యాటకులు ఆయా ప్రాంతాలకు పోటెత్తుతున్నారు. ముఖ్యంగా బాలి (ఇండోనేషియా), బ్యాంకాక్ (థాయ్‌లాండ్), వెనిస్ (ఇటలీ), బార్సిలోనా (స్పెయిన్), ఆమ్‌స్టర్‌డామ్ (నెదర్లాండ్స్) వంటివి ఓవర్ టూరిజం సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఆ నగరాల్లో ఉన్న జనాభాను మించి సంవత్సరం పొడవునా పర్యాటకులు ఈ నగరాలకు పోటెత్తుతుండటంతో వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం పెద్ద సమస్యగా మారింది. డిమాండ్‌కు తగ్గట్టు నివాస, ఆహార సదుపాయాలు కల్పించడానికి, హెూటళ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున స్థలాలు అవసరం పడుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో స్థానికులకు ఇళ్ల స్థలాలు దొరకడం లేదు. ఒకవేళ దొరికినా అత్యధికంగా ధర చెల్లించాల్సి వస్తోంది. అదేవిధంగా నిత్యం పర్యాటకులతో ట్రాఫిక్ సమస్యలు సైతం తలెత్తుతున్నాయి. దీంతో స్థానికులు తమ దైనందిన పనులు చేసుకోవడానికి, ఆఫీసులకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరప్ దేశం స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఇటీవల ఓవర్ టూరిజం సమస్యను అరికట్టాలని స్థానికులు నిరసనలకు దిగడం ఇందుకు నిదర్శనం. ఇళ్ల స్థలాల కొరత, ట్రాఫిక్ సమస్యలే కాకుండా తమ ప్రాంతాలకు భారీ ఎత్తున తరలివస్తున్న పర్యాటకులతో పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. ఆయా దేశాల పర్యాటకులు పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర అపరిశుభ్రమైన చర్యలతో చెత్తకుప్పల్లా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల వల్ల తమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ఓవర్ టూరిజం సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

పర్యాటకులకు మరింత భారమేనా?

అయితే ఆయా దేశాల్లోని పర్యాటక ప్రాంతాల్లో టూరిస్టు ట్యాక్స్ విధించడం పర్యాటకులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని కొందరు ట్రావెల్ ఆపరేటర్లు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల పర్యాటకులపై మరింత అదనపు ఖర్చు పడుతుందంటున్నారు. పర్యాటకులపై పన్ను విధించడం వల్ల వారు పన్ను లేని వేరే కొత్త గమ్యస్థానాలపై దృష్టి సారిస్తారని అంటున్నారు. దీనివల్ల పన్ను విధిస్తున్న దేశాలకు పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయం పడిపోతుందని పేర్కొంటున్నారు. మరికొందరు ట్రావెల్ ఆపరేటర్లు మాత్రం పర్యాటక పన్ను విధించడం మంచి విషయమేనని చెబుతున్నారు. పర్యాటకులకు వసతులు కల్పించడానికి, ఓవర్ టూరిజం సమస్యను ఎదుర్కోవడానికి టూరిస్టు ట్యాక్స్ ఉండాల్సిందేనని అభిప్రాయపడుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని పర్యాటక పన్నులు...

ఇటలీలోని వెనిస్ పర్యాటకుల తాకిడిని నియంత్రించడానికి 'డే-ట్రిప్పర్ ట్యాక్స్' పేరుతో ఒక్కో పర్యాటకుడి నుంచి రోజుకు 5 యూరోలు వసూలు చేస్తోంది. నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లో పర్యాటకులు తమ హెూటల్ బిల్లుపై 7% అదనంగా చెల్లించాల్సిందే. అంతేకాకుండా రాత్రి అక్కడే ఉంటే సిటీ ట్యాక్స్ కింద మరో 3 యూరోలు సమర్పించుకోవాల్సిందే. భారత్ పొరుగు దేశం భూటాన్ సైతం పర్యాటకుల నుంచి రోజువారీ రుసుమును వసూలు చేస్తోంది. వసతి, భోజనం, సాంస్కృతిక పర్యటనలను కవర్ చేయడానికి రోజుకు 200 నుంచి 250 డాలర్లను రోజువారీ సందర్శకుల రుసుము కింద తీసుకుంటోంది. ఓడ లేదా విమానం ద్వారా వెళ్లే అంతర్జాతీయ పర్యాటకుల నుంచి 'సయోనారా ట్యాక్స్' కింద జపాన్ 1,000 యెన్‌లు వసూలు చేస్తోంది. యూకేలోని మాంచెస్టర్‌లోని హెూటళ్లలో ఒక రాత్రి నివాసం ఉంటే ప్రతి పర్యాటకుడు ఒక పౌండ్.. నైట్ ట్యాక్స్ కింద చెల్లించాల్సిందే. స్పెయిన్‌లోని బార్సిలోనాలో వసతి రకాన్ని, ప్రదేశాన్ని బట్టి ఒక్కో రాత్రికి 4 యూరోల వరకు టూరిస్టు ట్యాక్స్ చెల్లించాలి. గతేడాది అక్టోబర్ 1 నుంచి న్యూజిలాండ్ టూరిస్టు ట్యాక్స్‌ను ఏకంగా మూడురెట్లు పెంచింది. అంతర్జాతీయ పర్యాటకులు ఆ దేశంలో అడుగుపెడితే 135 న్యూజిలాండ్ డాలర్లను చెల్లించాల్సిందే. భారతీయ పర్యాటకులు అత్యధికంగా వెళ్లే దేశాల జాబితాలో ఉన్న మలేషియా, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, గ్రీస్, క్రొయేషియా, ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, చెక్ రిపబ్లిక్, పోర్చుగల్ తదితర దేశాల్లోనూ టూరిస్టు ట్యాక్స్‌లు అమల్లో ఉన్నాయి. గతేడాది యూకే.. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ (ఈటీఏ)ను ప్రవేశపెట్టింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, కొన్ని యూరప్ దేశాల నుంచి యూకేకు రావాలనుకునేవారు ముందుగా ఈటీఏకి దరఖాస్తు చేసుకోవాలి.. అలాగే నిర్దేశిత రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధానాన్ని ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అన్ని దేశాలకు యూకే వర్తింపజేయనుంది. ఈ ఏడాది జనవరి 1 నుంచి రష్యా పర్యాటక పన్నును ప్రవేశపెట్టింది. ఈ ఏడాది మధ్య నుంచి థాయ్‌లాండ్ పర్యాటక పన్నును విధించడానికి సిద్ధమవుతోంది. విమానం ద్వారా తమ దేశంలో ప్రవేశించే పర్యాటకులు 300 బాత్‌లు చెల్లించాల్సి ఉంటుంది. అదే భూ లేదా సముద్ర మార్గం ద్వారా థాయ్‌లాండ్‌లో ప్రవేశిస్తే టూరిస్టు ట్యాక్స్ కొంత తక్కువ ఉంటుంది. మనదేశంలో ప్రముఖ వేసవి విడిది కేంద్రం.. కొడైకెనాల్‌లో ప్లాస్టిక్ బాటిళ్లను నియంత్రించడానికి పర్యాటకుల నుంచి రూ.20 గ్రీన్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు.

పర్యాటకులు ఏం చేయాలి?

విదేశాల్లో ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లాలనుకుంటే, ముందు ఆయా దేశాల్లో పర్యాటకులపై ఎలాంటి పన్నులు ఉన్నాయో తెలుసుకోవడం ఉత్తమమని ట్రావెల్ ఆపరేటర్లు చెబుతున్నారు. కొన్ని దేశాలు పర్యాటకులు విమానాశ్రయంలో దిగినప్పటి నుంచే పర్యాటక పన్నును వసూలు చేస్తున్నాయి. ఆ దేశంలో ఎన్ని రోజులు ఉంటారనేదాని ఆధారంగా ఈ రుసుములు ఉంటున్నాయి. మరికొన్ని దేశాలు పర్యాటకులు టూర్‌ని ముగించుకుని వెళ్లిపోతున్నప్పుడు పన్నును (డిపార్చర్ ట్యాక్స్) వసూలు చేస్తున్నాయి. కాబట్టి పర్యాటకులు తమ పర్యటనలకు ముందే ఈ ట్యాక్సుల గురించి తెలుసుకోవాలని ట్రావెల్ ఆపరేటర్లు చెబుతున్నారు.

# ఢిల్లీ గద్దె ఎవరిది?



ఢిల్లీ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమరంలో ఓటరు మనసు గెలిచేందుకు విస్తృత ప్రచారంచేసిన ప్రధాన పార్టీలన్నీ ఇప్పుడు ఓటింగ్ సరళి ఎలా ఉండబోతోందనే ఆలోచనలో తలమునకలయ్యాయి. మూడోసారి అధికార పీఠంపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్నేసింది. 23 ఏళ్లుగా అధికారానికి దూరమైన బీజేపీ ఈసారి ఎలాగైనా ఢిల్లీ ఉట్టికొట్టాలని నిశ్చయించుకుంది. అందుకే కమలనాథులంతా ఏకమై మునుపెన్నడూ లేనంతగా ఎన్నికల ప్రచారం చేశారు. ఉనికి కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ సైతం ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రాసహా ముఖ్యనేతలతో బాగా ప్రచారం చేయించింది. ఈసారి ఓటరు మహాశయుడు ఆప్ చీపురును పైకెత్తుతాడా? బీజేపీ కమలంను అందుకుంటాడా? కాంగ్రెస్ 'చేయి' పట్టుకుని నడుస్తాడా? అనేది రేపు జరగబోయే పోలింగ్‌తో తేలనుంది. ఉచిత విద్యుత్, మహిళా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలోకి నేరుగా నగదు జమ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు ఉపకార వేతనం, పెన్షన్లు, వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు ఇస్తామని ప్రధాన పార్టీలన్నీ ఊదరగొట్టాయి. అయితే రూ.12 లక్షల వార్షిక ఆదాయానికి ఎలాంటి ట్యాక్స్ చెల్లించనక్కర్లేదని సాధారణ బడ్జెట్‌లో ప్రకటించి బీజేపీ పార్టీ ఢిల్లీ మధ్య తరగతి ఓటర్లను దాదాపు తనవైపునకు తిప్పుకున్నంత పనిచేసింది. ఈ ప్రకటన ఫలితాలు పోలింగ్ సరళిలో ఏమేరకు ప్రతిఫ లిస్తాయో చూడాలి మరి. రూ.10 లక్షల వార్షికా దాయంపై ఎలాంటి ట్యాక్స్ ఉండకూడదని ఆప్ చీఫ్ కేజ్రీవాల్ ఇన్నాళ్లూ డిమాండ్ చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంతకుమించి లబ్ధి చేకూ రేలా చేసి ఓటర్లు కమలం వైపు తల తిప్పేలా చేసింది. ఈ నేపథ్యంలో అసలు ఏఏ అంశాలు ఢిల్లీ ఎన్నికల్లో ఈసారి ప్రధాన పాత్ర పోషించే వీలుందనే చర్చ మొదలైంది.

మధ్య తరగతి కుటుంబాలు

ఢిల్లీలోని కుటుంబాల్లో 67 శాతం కుటుంబాలు మధ్య తరగతికి చెందినవే. ఇంతటి పెద్ద సంఖ్యలో ఉన్న మధ్య తరగతిని పార్టీలు ప్రధానంగా ఆకట్టుకునే ప్రయత్నంచేశాయి. సాధారణ బడ్జెట్‌లో ప్రకటించినట్లు రూ.12 లక్షల వార్షికాదాయంపై ట్యాక్స్‌ను తొలగిస్తే మిగతా వర్గాల కంటే ముందుగా లబ్ధి చేకూరేది ఈ మధ్య తరగతి వాళ్లకే. ఈ లెక్కన బడ్జెట్ ప్రకటన తర్వాత ఈసారి మధ్య తరగతి వర్గాలు బీజేపీకే జై కొట్టే అవకాశాలు ఒక్కసారిగా పెరిగాయి. రెండుసార్లు అధికారంలో ఉన్న ఆప్ ప్రస్తుతం కొంతమేర ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. దీనికి ఆప్ నేతలపై వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలు ప్రధాన కారణం. ఢిల్లీ పరిధిలో మద్యం విధానంలో అక్రమాలు చేసి వందల కోట్లు కూడబెట్టారని ఆప్ నేతలపై ఈడీ అభియోగాలు మోపడం తెల్సిందే. ఈ అవినీతి మరకలను వెంటనే తొలగించుకోవడంలో ఆప్ నేతలు విఫలమయ్యారు. దిగజారిన ప్రతిష్ట ఇప్పుడు పోలింగ్‌లో పార్టీకి వచ్చే ఓట్ల సంఖ్యను దిగజారుస్తుందని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

ముస్లింలు, దళితులు

ఢిల్లీ రాష్ట్రంలో ముస్లింల జనాభా 12.68 కాగా దళితుల జనాభా 16.92 శాతం. దళితులు ఎక్కువగా ఢిల్లీలోని జుగ్గీలుగా పిలిచి మురికివాడల్లో నివసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మురికివాడలను తొలగిస్తుందన్న భయాలతో వీళ్లంతా తమకు ఆదుకుంటుందని అధికార ఆప్ పార్టీకే జై కొట్టారు. అయితే మురికివాడల జోలికి మేం రాబోమని ఇటీవల ప్రధాని మోదీ ప్రకటించడంతో వీళ్లంతా ఈసారి బీజేపీ వైపు నడవొచ్చనే మాట వినిపిస్తోంది. రాష్ట్రంలో దశాబ్దకాలంగా అధికారంలో లేని కాంగ్రెస్‌తో పోలిస్తే ముస్లింలు ఈసారి కూడా ఆప్ వెంటే ఉండే అవకాశాలున్నాయి. ప్రధానంగా ఆరు నియోజకవర్గాల్లో ముస్లింల జనాభా ఎక్కువ. సీలాంపూర్ నియోజకవర్గంలో అయితే ఏకంగా సగం మంది ఓటర్లు ముస్లింలే. మాటియా మహల్ నియోజకవర్గంలో 48 శాతం మంది, ఓఖ్లాలో 43 శాతం మంది, ముస్తఫాబాద్‌లో 36 శాతం మంది, బలీమరాన్‌లో 38 శాతం మంది, బబర్‌పూర్‌లో 35 శాతం మంది ముస్లిం ఓటర్లే ఉన్నారు. 2020 ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఈ ఆరు స్థానాలను ఆప్ గెల్చుకుంది.

ఉచితాలు

ఉచితంగా ఇస్తామంటూ బీజేపీ, ఆప్‌లు ఎన్నికల ప్రచారం చేపట్టాయి. ఉచితంగా విద్యుత్, ఉచితంగా నీటి సరఫరా, మహిళల ఖాతాకు నగదు బదిలీ చేస్తామని ఆప్ ఉచిత హామీలు గుప్పించింది. ఆప్‌తో పోలిస్తే బీజేపీ కాస్త తక్కువ హామీలనే ఇచ్చింది. అయితే రూ.12 లక్షల వార్షికాదాయంపై ట్యాక్స్ మిన హాయింపుతో ఆమేరకు జనానికి లబ్ధి చేకూరు తుందని, అది కూడా ఓ రకంగా ఉచిత హామీయేనని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

మహిళలు

ఢిల్లీ ఓటర్లలో 48% మంది మహిళలు ఉన్నా రు. దీంతో గెలుపు అవకాశాలను మహిళ లనూ నిర్ణయించనున్నారు. మొత్తంగా 71.7 లక్షల మంది మహిళా ఓటర్లు న్నారు. ముఖ్య మంత్రి మహిళా సమ్మాన్ యోజన పథకం కింద ఇస్తున్న నగదును రెట్టింపు చేస్తామని, నేరుగా బ్యాంక్ ఖాతాలో వేస్తామని మహిళలకు ఆమ్ ఆద్మీ పార్టీ హామీ ఇచ్చింది. నెలకు రూ.2,100 ఇస్తామని ప్రకటించింది. మేం అధికారంలోకి వస్తే నెలకు రూ.2,500 బదిలీచేస్తామని బీజేపీ ప్రకటించింది.

ముఖ్యమంత్రి అభ్యర్థి

ఆమ్ ఆద్మీ పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఢిల్లీ అంతటికీ తెలుసు. కేజ్రీవాల్ తప్ప ఇంకెవరు ఆ పదవికి పోటీపడటర్లేరు. గతంలో బెయిల్ లభించక జైలులో ఉన్న కారణంగా ఆతిశీని సీఎం పీఠంపై కూర్చోబెట్టారు. ఈసారి గెలిస్తే కేజ్రీవాల్ మళ్లీ సీఎం కుర్చీపై ఆసీనులవుతారు. బీజేపీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఓటరుకు తెలీదు. ప్రధాని మోదీ పేరు, ఛరిష్మా మీదనే బీజేపీ ఓట్లు అడుగుతోంది. సీఎం అభ్యర్థిని ప్రకటించే దమ్ము కూడా బీజేపీకి లేదని తరచూ కేజ్రీవాల్ వెక్కిరించడం తెల్సిందే.

ఫలోదీ సత్తా బజార్ ఏం చెబుతోంది?

ఈసారి ఎన్నికల్లో ఆప్ పార్టీయే ఫేవరెట్‌గా నిలుస్తోందని 'ది ఫలోదీ సత్తా బజార్' తన అంచనాల్లో పేర్కొంది. 2015, 2020 ఎన్నికల కంటే ఈసారి ఆప్ మరింత బలంగా ఎన్నికల బరిలో దూకిందని వ్యాఖ్యానించింది. 70 సీట్లున్న అసెంబ్లీలో దాదాపు 38 నుంచి 40 చోట్ల ఆప్ గెలుస్తుందని ఈ సంస్థ అంచనావేసింది. ఆప్ తర్వాత బీజేపీ దాదాపు 30 నుంచి 32 నియోజకవర్గాల్లో జయకేతనం ఎగరేయొచ్చని సంస్థ చెబుతోంది. కాంగ్రెస్ ఏమేరకు రాణిస్తుందనే వివరాలను సంస్థ వెల్లడించలేదు. ఉనికి కోసం పోరాడుతున్న పార్టీపై సర్వే చేపట్టలేదని తెలుస్తోంది.

## ఆందోళనలో ఇస్రో

న్యూఢిల్లీ: ఎన్‌వీఎస్-02 ఉపగ్రహ కక్ష్యను పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కాకపోవడంపై ఇస్రో వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. జనవరి 31వ తేదీన ప్రయోగించిన ఈ ఉపగ్రహంలోని థ్రస్టర్లను మండించేందుకు శాస్త్రవేత్తలు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అయితే, ఆక్సిడైజర్‌ను అందించే వాల్వులు తెరుచుకోవడం లేదు. లిక్విడ్ అపోజీ మోటార్(ఎల్ఏఎం) వ్యవస్థ విఫలమైందని అంటున్నారు. దీంతో, ప్రత్యామ్నాయాలను వెతికే పనిలో ఉన్నారు. ప్రస్తుతం జియో సిక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్(జీటీవీ)లో ఉన్న ఈ శాటిలైట్ థ్రస్టర్లను యాక్టివేట్ చేయకుంటే అది దీర్ఘవృత్తాకార కక్ష్యలోనే ఉండిపోయే ప్రమాదముంది. 'నిర్దేశిత దూరం దాన్ని తీసుకెళ్లాలంటే ఎల్ఏఎంను మండించాలి. ఎల్ఏఎంలో ఇంజిన్, ఆక్సిడైజర్, ఇంధనం ఉంటాయి. ఇంజిన్ యాక్టివేట్ కావాలంటే ఆక్సిడైజర్ ప్రవహించాలి. అయితే, ఆక్సిడైజర్ వాల్వులు తెరిచేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ఈ ప్రక్రియ అసాధ్యంగా మారింది'అని ఓ నిపుణుడు వివరించారు.

నిపుణుల బృందం

ప్రస్తుతం జియో స్టేషనరీ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోనే ఉండిపోయిన ఉపగ్రహాన్ని జియో స్టేషనరీ ఆర్బిట్‌లోకి తీసుకెళ్లాల్సి ఉంది. దేశ వ్యాప్తంగా నావిగేషన్ సేవలను అందించేందుకు ఇది అత్యంత కీలకం. ఎన్‌వీఎస్%-%02లోని ఇతర వ్యవస్థలన్నీ సక్రమంగానే పనిచేస్తున్నాయి. భూ కేంద్రంతో సంబంధాలు కూడా సజావుగా సాగుతున్నాయి. అయితే, ఎల్ఏఎంను మండించలేకపోవడంతో నిర్దేశిత కక్ష్యలోకి దీనిని పంపించలేని పరిస్థితి ఏర్పడింది. ఇందుకు ప్రత్యామ్నాయాలను కనిపెట్టేందుకు ఇస్రో ప్రత్యేకంగా నిపుణులు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇవన్నీ సజావుగా సాగితే సరి, లేకుంటే ఉపగ్రహం తిరిగి భూమిపై పడిపోయే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ముక్కలై మండిపోతుందా..!

ఎల్ఏఎంను ఫైర్ చేయకుంటే, శాటిలైట్‌ను నిర్దేశిత కక్ష్యలోకి పంపే వీల్లేదు. అందుకే, అది ఆ కక్ష్యలోనే ఉండిపోనుంది. ఈ నేపథ్యంలో దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉండే ఎన్‌వీఎస్-02 నుంచి సాధ్యమైనంత మేర సమాచారం రాబట్టుకోవడం మాత్రమే ఇస్రో చేయగలిగిందని నిపుణులు అంటున్నారు. థ్రస్టర్లను యాక్టివేట్ చేయలేని పరిస్థితుల్లో దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉండే ఎన్‌వీఎస్-02 కక్ష్యలో మార్పుల కారణంగా అంతరిక్ష వాతావరణం లాక్కెళుతుంది. దీంతో, కక్ష్య నుంచి దూరంగా వెళ్లిపోయి వాతావరణంలోకి తిరిగి ప్రవేశిస్తుంది. తీవ్ర ఘర్షణ కారణంగా ముక్కలై మండిపోతుంది. తర్వాతి తరం నావిక్ వ్యవస్థలో భాగంగా ఇస్రో పంపే శాటిలైట్లలో ఎన్‌వీఎస్-02 రెండోది. భవిష్యత్తులో ఇటువంటి వాటిని మరికొన్నిటిని ప్రయోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. వీటి వల్ల భారత్‌తోపాటు చుట్టుపక్కల 1,500 కిలోమీటర్ల పరిధిలోని వినియోగదారులకు జీపీఎస్, టైమింగ్ డేటా వంటి సమాచారం అందుతుంది.

## ఎన్‌వీఎస్-02 కూలనుందా?




EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com